ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 223, పేజీలు - 08

మంగళవారం, డిసెంబర్ 24, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టేయాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీని వల్ల ప్రజాధనం 2లో..

షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు బంగ్లాదేశ్ లేఖ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ రాసింది. షేక్ హసీనాను అప్పగించాలని కోరుతూ రాసిన లేఖను బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉన్న భారత దౌత్య కార్యాలయంలో అందించినట్టు బంగ్లాదేశ్ హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ వెల్లడించారు. షేక్ హసీనా హయాంలో ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు భారత్‌కు పంపిన 2లో..

విచారణకు రండి

- అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సినీ నటుడు అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. నేడు ఉదయం విచారణకు రావాల్సిందిగా చిక్కడపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నేడు 11 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. పుష్ప 2 సినిమా విడుదల 2లో..

ఎమ్మెల్యేలకు 2 నెలలుగా

అందని జీతాలు

- ప్రభుత్వానికి స్పీకర్ లేఖలు

శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవలె అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీ కూటమి జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు దక్కించుకుని ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఇక జమ్మూ కాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు గడిచిపోయింది. అయితే ఈ 2 నెలలు దాటినా జమ్మూ కాశ్మీర్ ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ఒక్క నెల వేతనం కూడా అందలేదు. అయితే గతంలో ఉన్న నిబంధనలు, చట్టాలు ఎమ్మెల్యేలకు జీతాలు ఇచ్చేందుకు సరిపోవని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక జీతాలు అందని విషయం కాస్తా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ 2లో..

ఐయామ్ సారీ

2లో..

- జాతీయ మీడియాకు సారీ చెప్పిన హైదరాబాద్ కమిషనర్
- సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతిస్తోందంటూ చేసిన వ్యాఖ్యలపై వివరణ
- ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నానంటూ ట్వీట్

పవర్ ఫుల్ లీడర్‌గా

రేవంత్ రెడ్డి

- అందివచ్చిన అవకాశాలతో దూసుకుపోతున్న సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదృష్టం తెచ్చినది 2023 ఏడాది అయితే ఆయన ఎంతటి పవర్ ఫుల్ లీడర్ అన్నది 2024 చాటి చెప్పింది. ఆయనకు ఈ ఏడాది ఎండింగ్ తో ఏడాది పాలన సీఎం గా పూర్తి అయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినపుడు రేసులో కొందరు సీనియర్లు పోటీ పడి మంత్రులు అయ్యారు. అలా కొంత కాంగ్రెస్ తరహా పోటీ వాతావరణం అయితే ఆయనకు పార్టీలో ఉంది. కానీ 2024లో అది పూర్తిగా మారిపోయింది.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 సీట్లకు మెజారిటీ అయితే కాంగ్రెస్ గెలుచుకోలేదు. బీజేపీతో సమానంగా ఎనిమిది మంది ఎంపీలనే రేవంత్ రెడ్డి సారథ్యంలో గెలిపించగలిగారు. అయినా సరే కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వద్ద ఆయన పలుకుబడి ఏ మాత్రం తగ్గలేదు. ఆయన ఏమి చేసినా గో ఎహెడ్ అన్నట్లుగానే పరిస్థితి ఉంది. ఒకనాడు వైఎస్సార్ అత్యధిక స్వేచ్ఛను కాంగ్రెస్ సీఎం గా అనుభవించారు. ఆ స్థాయిలో కాకపోయినా ఇంచుమించుగా అదే మాదిరిగా రేవంత్ రెడ్డి అయితే కాంగ్రెస్ లో ఫ్రీ హ్యాండ్ తీసుకుని దూకుడు చేస్తున్నారు. ఆయనలోని రెండవ కోణాన్ని ఆవిష్కరించిన ఏడాదిగా 2024ని చెప్పుకోవాలి. రేవంత్ రెడ్డి నో మొహమాటమ్స్ అన్నట్లుగా తన పని తాను చేసుకుని పోతున్నారు. హైడ్రా పేరుతో ఆయన భారీ నిర్మాణాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని కూల్చివేయడంతో అసలు సిసలు తనదైన పాలనకు తెర తీశారు. ఈ క్రమంలో టాలీవుడ్ ప్రముఖుడు అయిన అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ ని సైతం కూల్చేశారు. అదే విధంగా చాలా మంది నిర్మాణాలూ కూల్చబడ్డాయి. మూసీ నది సుందరీకరణ పేరుతో మరో కార్యక్రమం చేపట్టారు. తన పట్టుదలను ఆయన ఈ విషయంలో చూపాల్సినంతగా చూపుతున్నారు. ఇక టాలీవుడ్ కి సంబంధించి ఒక వైపు వరాలు ఇస్తూనే మరో వైపు బిగిస్తున్నారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రచారం చేస్తేనే టికెట్ల ధరల పెంపు అని ఒక కండిషన్ అయితే ఆయన పెట్టారు. అయినా సరే ఇది బాగానే ఉంది అనుకున్నారు. టాలీవుడ్ కి తన సాయం ఉంటుందని చెబుతూనే ప్రభుత్వానికి కూడా సహకరించాలని కోరుతున్నారు. ఇక టాలీవుడ్ టాప్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ అయితే ఈ ఏడాది ఎండింగులో టాలీవుడ్ ని కుదిపేసిన అతి పెద్ద సంచలనంగా 2లో..

పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు

34 శాతం రిజర్వేషన్లు

- పింఛన్ తొలగింపు ప్రచారంపై సీఎం చంద్రబాబు స్పష్టత



అమరావతి (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయపరమైన పోరాటం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. సచివాలయంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖపై ఆయన సమీక్షించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు సీఎంకు వివరించగా సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని అధికారులకు సూచించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. దీనికి చట్టబద్ధత కూడా తెస్తామని దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గత 2లో..

రికమెండేషన్లకు గుడ్ బై

- టాలెంట్ ఉంటే చాలు ఉద్యోగం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రికమెండేషన్లకు తలొగ్గకుండా ప్రతిభ కలిగిన వారికే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా 71వేల మందికి నియామక పత్రాలు అందజేస్తున్నామని చెప్పారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్ లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని, దళారుల మాట విని మోసపోవద్దని సూచించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు 2లో..

ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు

- రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు అన్యాయం చేశాడని విమర్శ
- కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందన్న హరీశ్ రావు
- కొత్త పథకాలు ఇవ్వలేదు, ఉన్న పథకాలు కూడా బంద్ చేశారని ఆగ్రహం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వాన్ని ఎవరైనా అడిగినా ప్రశ్నించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అన్యాయం చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఉండగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించామన్నారు. ఈ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగిన వాళ్ళను బెదరగొడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎంగా హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడన్నారు. ఏడాదిలో తొమ్మిది మతకల్లోలాలు చోటు చేసుకున్నాయన్నారు. 2లో..

కాంగ్రెస్‌కు దగ్గరగా జగన్

- షరతులు వర్తిస్తాయట.!

అమరావతి (ప్రశ్న న్యూస్) షర్మిలను జగన్ టార్గెట్ చేశారా? ఆమెను పదవి నుంచి దించడమే ధ్యేయంగా పావులు కదుపుతున్నారా? కాంగ్రెస్ హై కమాండ్ ముందు అవే షరతులు పెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసిపి ఓడిపోయిన తర్వాత జగన్ ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. సమీక్షలకు తాడేపల్లికి వస్తున్నారు. అంతే వేగంగా తిరిగి బెంగళూరు చేరిపోతున్నారు. ఈ క్రమంలో జగన్ మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన కీలక భాగస్వామి. బిజెపి అగ్రనేతలు చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ కు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. వచ్చే ఎన్నికలు మరోసారి ఆ మూడు పార్టీలు కలిసే వెళ్తాయి. ఏపీ ప్రభుత్వ నిర్వహణ విషయంలో 2లో..

ఈనెల 30న కేబినెట్ భేటీ

- రైతు భరోసా, రేషన్ కార్డులపై విధివిధానాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈనెల 30వ తేదీన తెలంగాణ మంత్రివర్గం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక పథకాలకు సంబంధించి విధివిధానాలు రూపొందించే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. మరీ ముఖ్యంగా ఎప్పటి నుంచో తెలంగాణ రైతులు ఎదురు చూస్తున్న రైతు భరోసాకు సంబంధించి ఈ కేబినెట్ భేటీలో చర్చించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట బోర్డు ఏర్పాటుపై తెలంగాణలో మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇక రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇక రేషన్ కార్డు పొందేందుకు అర్హతలు, విధివిధానాలు, వార్షిక ఆదాయ పరిమితిపై ఇప్పటికే 2లో..

ఐయామ్ సారీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంధ్య థియేటర్ ఘటన, అల్లు అర్జున్ ఇష్యూలో మీడియాపై తాను చేసిన కామెంట్ల పట్ల హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. నేషనల్ మీడియాను ఉద్దేశించి ఆదివారం (డిసెంబర్ 22) తాను చేసిన కామెంట్లను వెనక్కి తీసుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ ఘటనపై నేషనల్ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయి అలా మాట్లాడాల్సి వచ్చిందని తాను మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు. పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చినప్పుడు అక్కడ అసలేం జరిగిందో తెలుపుతూ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆదివారం ప్రెస్‌మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ప్రెస్ మీట్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ నేషనల్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతా సంచలన కామెంట్స్ చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలపై అసహనం వ్యక్తం చేసిన సీవీ ఆనంద్ నేషనల్ మీడియా అల్లు అర్జున్‌కు మద్దతు ఇస్తుందంటూ కామెంట్స్ చేశారు. నేషనల్ మీడియా ఎప్పుడో అమ్ముడుపోయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ వీడియోను తాజాగా సౌమిత్ అనే వ్యక్తి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'సంధ్య థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్ట్‌కు సంబంధించి నేషనల్ మీడియాపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చేసిన వ్యాఖ్యలు చాలా సున్నితమైనవిగా, పరిణితి లేనట్టుగా ఉన్నాయి. నేషనల్ మీడియాను అల్లు అర్జున్ కొనేసినట్టు సీపీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా? ఇది సముచితమేనా రేవంతి రెడ్డి గారూ?' అని సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాజాగా ఈ పోస్ట్‌కి హైదరాబాద్ సీవీ సీవీ ఆనంద్ స్పందించారు. సంధ్య థియేటర్ ఘటనపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని చెప్పారు. ప్రెస్‌మీట్‌లో జర్నలిస్టులు రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను కాస్త సహనాన్ని కోల్పోయానని అన్నారు. తనను క్షమించాలని ట్వీట్ చేశారు. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుందని.. తాను చేసింది పొరపాటుగా భావిస్తున్నట్లు చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలను మనస్ఫూర్తిగా వెనక్కి తీసుకుంటున్నానని సీవీ ఆనంద్ ట్వీట్‌లో వెల్లడించారు. ఇక సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ ఆదివారం నాటి ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని చెప్పారు.

పవర్ ఫుల్ లీడర్‌గా రేవంత్ రెడ్డి

చెప్పాలి. తెలుగు సినీ పరిశ్రమ ప్రపంచ ఖ్యాతిని గడిస్తున్న నేపథ్యంలో పుష్ప టూ సూపర్ సక్సెస్ అయిన క్రమంలో పాన్ ఇండియా హీరోగా ఎస్టాబ్లిష్ అయిన అల్లు అర్జున్ అరెస్ట్ జాతీయ స్థాయిలో కుదిపేసింది. దానికి గల కారణాలను జాతీయ మీడియాకు అలాగే తెలంగాణా అసెంబ్లీలోనూ తెలియజేయడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాల్సినవి అన్నీ చెప్పేశారు. అంతే కాదు 2024 ముగియనున్న నేపథ్యంలో టాలీవుడ్ కి చేదు వార్తనే వినిపించారు.

తాను సీఎం గా ఉన్నంత కాలం బెనిఫిట్ షోలు ఉండవని, అలాగే టికెట్ ధరలు పెంచడం అన్నది ఉండదని కూడా సంచలన ప్రకటన చేశారు. ఈ విధంగా టాలీవుడ్ కి తెలంగాణా ప్రభుత్వ గట్టి షాక్ ఇచ్చేసింది. రేవంత్ రెడ్డి టాలీవుడ్ కి వరాలు ఇస్తున్నారు అని ముగిసేలోగానే ఆయన తాను కచ్చితంగానూ ఉంటాను అని చెప్పేస్తున్నారు. ఇటీవల టాలీవుడ్ మరో ప్రముఖుడు నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు అధికారులు వచ్చి మార్కింగ్స్ తీయడం భూసేకరణలో భాంగా కొంతభాగం ఆయన స్థలం కూడా పోతుందని వార్తలు రావడమూ కలకలం రేపింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మీడియాతో ఇంటరాక్ట్ అయిన రేవంత్ రెడ్డి చంద్రబాబుతో తన రిలేషన్స్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలే చేశారు. గురువు శిష్యుడూ అని ఆయననూ తనను కలిపి అంటే ఊరుకోనని స్పష్టం చేశారు. తాను బాబుకు ఒకనాడు సహచరుడిని అన్నారు.
ఆయన మీద తనకు అపారమైన గౌరవం ఉందని కూడా చెప్పుకున్నారు. ఇలా రేవంత్ రెడ్డి అయితే తనదైన కచ్చితత్వంతో దూకుడుతోనే పాలన సాగిస్తున్నారు.

ఏడాది చివరిలో కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టింది. దాంతో బీఆర్ఎస్ తో రాజకీయ సమరం ఏ స్థాయిలో ఉంటుందో చెప్పేశారు. ఈ రోజున దేశంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం కొంత ఇబ్బందిని ఎదుర్కొంటోంది. పెద్ద రాష్ట్రాలుగా కర్ణాటక, తెలంగాణా మాత్రమే ఆ కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. వివిధ రాష్ట్రాలలో ఎన్నికల్లో పరాజయాలు వెక్కిరిస్తున్నాయి. దాంతో జాతీయ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డిని కొనసాగిస్తూ ఆయనకు మద్దతుగానే నిలుస్తోంది. దాంతో రేవంత్ రెడ్డి పూర్తి అధికారాలతో గతంలో వైఎస్సార్ తప్ప ఏ కాంగ్రెస్ సీఎం కి దక్కనంత ఫ్రీడం ని తిరిగి అనుకుంటున్నారు అని అంటున్నారు. ఆ విధంగా ఆయన అందివచ్చిన అవకాశాలతో దూసుకుని పోతున్నారు.

రికమెండేషన్లకు గుడ్ బై

అందజేశారు. నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి ఇప్పటివరకు 10 రోజ్ గారి మేళాలు పూర్తయ్యాయని, ఇది 11వ మేళా అని చెప్పారు. ఈ కార్యక్రమంతో సుమారుగా 10లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలని, ఖాళీలు ఉండొద్దని ప్రధాని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేదని, కానీ ఇప్పుడు మాత్రం పూర్తి పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

- తక్కువ ఖర్చుతో నెట్ సర్వీసెస్

కరోనా మహమ్మారితో చాలా దేశాలు ఆర్థికంగా ఎంతో నష్టపోయాయని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో తయారవుతోన్న మొబైల్ ఫోన్లు అభివృద్ధి చెందిన దేశాలకు సైతం ఎగుమతి అవుతున్నాయన్నారు. దేశంలో 5జీ సేవలు రెట్టింపవుతున్నాయని, కానీ ఇప్పటికీ చాలా దేశాల్లో 5జీ లేదని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో నెట్ సేవలు అందిస్తోన్న దేశం మన దేశమని కొనియాడారు. మన దేశ యువత అతి తొందర్లోనే ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

- అల్లు అర్జున్ ఇంటిపై దాడి

అంతకుముందు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని కిషన్ రెడ్డి ఖండించారు. ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు అల్లు అర్జున్ నివాసంపై జరిగిన రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతి, భద్రతల వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ఈ ఘటన పౌరుల భద్రత, శాంతి భద్రతలను రక్షించడంలో కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రతిబింబిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళాకారులను, సినీ పరిశ్రమను టార్గెట్ చేయడం ప్రమాదకరమైన ఆనవాయితీగా మారిందని విమర్శలు గుప్పించారు. ఈ ఘటన కాంగ్రెస్ కు మద్దతుగా జరిగిందా లేదంటే స్పాన్సర్డ్ గా జరిగిందా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

ఎమ్మెల్యేలకు 2 నెలలుగా అందని జీతాలు

స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యేల వేతనాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరణ కోరుతూ స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వానికి అధికారికంగా ఒక లేఖ రాశారు. ఎమ్మెల్యేల జీతాలకు సంబంధించి అంశంపై వెంటనే ఒక క్లారిటీ ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి సూచించారు.అయితే జమ్మూ కాశ్మీర్‌లో ప్రస్తుతం ఉన్న నిబంధనలు సరిపోవని అనుకుంటే ఎమ్మెల్యేల జీత భత్యాలను పెంచే బిల్లును ప్రవేశపెట్టే అధికారం శాసనసభకు ఉంటుందని ఆ రాష్ట్ర అధికారిక వర్గాలు తెలిపాయి. జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆ రాష్ట్ర అసెంబ్లీ స్వంత చట్టాన్ని రూపొందించే వరకు లెఫ్టినెంట్ గవర్నర్ తప్పనిసరిగా ఎమ్మెల్యేల జీతాలను నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే ఎమ్మెల్యే వేతనాలు, అలవెన్సుల్లో మార్పులను సూచించే అధికారం రాష్ట్ర అసెంబ్లీకి ఉంటుంది.

ఇక 2019లో జమ్మూ కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్–కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించింది. ఇక సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఒమర్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తిరిగి తీసుకువచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇక ఇప్పటికే జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదాకు సంబంధించి ఆ రాష్ట్ర కేబినెట్ చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు.

హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్లు

వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. వీటిని సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు తాజాగా కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని కూడా అబద్ధాలకు వేదికగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్, హనుమకొండలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్ సమస్య ముఖ్యమైందని కానీ, ప్రజల సమస్యలు ముఖ్యం కావా? అని ప్రశ్నించారు. 20 వేల సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రోడ్డు మీద పడితే ఎందుకు పట్టించుకోవని నిలదీశారు. 'అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి, మంత్రులు మోసం చేశారు. ఎంతమంది మాట్లాడినా చలనం లేకుండా ఉన్నారు. విద్యా శాఖకు మంత్రి లేదు. బడ్జెట్‌లో 15 శాతం నిధులు అని, 7 శాతం కూడా పెట్టలేదు. నిరసన చేయడం వల్ల లక్షల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. రేవంత్ ఇచ్చిన హామీ అమలు చేసే వరకూ నిరంతరం మీకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. ముల్లును ముళ్ళు తోనే తీయాలన్నట్లు, సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించండి. రేవంత్‌ను నిలదీయండి.' అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

షేక్ హసీనాను అప్పగించండి

ఆ లేఖలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆరోపించింది. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఢాకాకు పంపించాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో ఆమె దేశం వదిలి వచ్చారు. ఆమె ఆగస్ట్ నుంచి భారత్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో షేక్ హసీనాను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ లేఖ రాసింది. వ్యక్తుల అప్పగింతకు సంబంధించి భారత్–బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం ఉందని, దీని ప్రకారం హసీనాను స్వదేశానికి తీసుకురావొచ్చని జహంగీర్ ఆలమ్ తెలిపారు. బంగ్లాదేశ్ హైకమిషన్ నుంచి లేఖ అందిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. బంగ్లాదేశ్ నుంచి షేక్ హసీనాను ఢాకాకు పంపించాలంటూ లేఖ వచ్చిందన్నారు. ప్రస్తుతం దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమన్నారు.

విచారణకు రండి

సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. సంధ్య థియేటర్‌లో బెనిఫిట్ షో ఏర్పాటు చేయగా. అల్లు అర్జున్ అభిమానులు పోటెత్తారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ సైతం సినిమా చూసేందుకు సంధ్య థియేటర్‌కు రావటంతో జనసందోహం మరింత పెరిగింది. ఈ క్రమంలోనే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను ఏ11గా పేర్కొన్నారు. అనంతరం ఇటీవలే అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ కూడా చేశారు. ఓ రాత్రి పాటు చంచల్ గూడ జైలులో ఉంచారు. అయితే తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలై ఇంటికి చేరుకున్నారు. అల్లు అర్జున్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఇక అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయడం పోలీసులు చెప్పినా కూడా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లేందుకు ఇష్టపడలేదంటూ రేవంత్ రెడ్డి చెప్పడంతో హీట్ మరింత పెరిగింది. అయితే అదే రోజు సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై దుమారం కొనసాగుతున్న వేళ పోలీసులు ఆ రోజు సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిందనే దానిపై వీడియోలు కూడా విడుదల చేశారు. ఈ క్రమంలోనే నేడు విచారణకు రావాలంటూ అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు పంపారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఏం జరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లు కోల్పోయారని ఇవి తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారని గుర్తు చేశారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సమీక్షలో చర్చించారు.

- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పనపై..

అలాగే, బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా సీఎం చంద్రబాబు సమీక్షించారు. బాలికల హాస్టళ్లు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,100కు పైగా బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉండగా ప్రభుత్వ భవనాలు 660, అద్దె భవనాలు 450 ఉన్నాయి. డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని కూడా చెల్లించాలని సీఎం ఆదేశించారు. ఆగస్ట్ నాటికి కాస్మోటిక్ బిల్లులు రూ.20 కోట్లు పెండింగ్‌లో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. విద్యార్థులకు సామగ్రి, ఇతర వస్తువుల కోసం బడ్జెట్‌లో రూ.18 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. త్వరలోనే విద్యార్థులకు సామగ్రిని కొనుగోలు చేసి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని నిర్దేశించారు.

- పింఛన్ల తొలగింపుపై..

బీసీ సంక్షేమ శాఖపై సమావేశం నిర్వహించిన అనంతరం సామాజిక పింఛన్ల పంపిణీ అంశంపైనా అధికారులతో సీఎం చర్చించారు. రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలో అనేక మంది అనర్హులున్నారని చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేలతో పాటు అధికారుల నివేదికల్లో కూడా ఇదే అంశం స్పష్టమవుతోందని చెప్పారు. దీంతో పింఛన్ల తనిఖీ చేపట్టామని అర్హులందరికీ పింఛన్లు అందాలనేదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో అనర్హులకు పింఛన్లు ఇవ్వడం సరికాదని, ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే విషయం తేలాలంటే నిర్దిష్టమైన నిబంధనలు అమలవ్వాలని పేర్కొన్నారు. అనర్హులను తొలగించేందుకే పూర్తిస్థాయిలో పింఛన్ల తనిఖీ చేపట్టాలన్నారు. పింఛన్ల తనిఖీనే కొందరు తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిపై అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అటు, ప్రతీ సామాజికవర్గానికీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని అధికారులకు సూచించారు.

పశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు

ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేశారని ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలో కొత్త పథకాలు ఇవ్వకపోగా బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలను కూడా బంద్ చేశారన్నారు. రైతు బంధు ఎప్పుడు ఇస్తావని అడిగితే రెండు గంటల పాటు చెత్త ఉపన్యాసం ఇచ్చారని విమర్శించారు. కౌలు రైతులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎలాంటి కోతలు లేకుండా ప్రతి కూలీకి రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధును ఆపలేదని గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. మెదక్ జిల్లాలో ఒకేరోజు ముగ్గురు రైతులు, ఏడాది కాంగ్రెస్ పాలనలో వందలాది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కానీ ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదక్ వస్తున్నారని నిలదీశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నారని, వడ్లు కూడా కొనలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

కాంగ్రెస్‌కు దగ్గరగా జగన్

చంద్రబాబుకు కేంద్ర పెద్దలు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. దీంతో బిజెపిపై ఆశపడితే తనకు ఇబ్బందులు తప్పవని జగన్ భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ఏదో ఒక కూటమిలో చేరాలని భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కనిపిస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీతో గత అనుభవాల దృష్ట్యా జగన్ ఆసక్తి కనబరచడం లేదు. అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లు మాత్రం జగన్ ను పార్టీ హై కమాండ్ తో కలపాలని చూస్తున్నారు. బెంగళూరు నుంచి ఇదే అంశంపై చర్చలు జరుపుతున్నట్లు ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే కాంగ్రెస్ తో కలవాలంటే చాలా రకాల షరతులు జగన్ వారి ముందు పెట్టినట్లు సమాచారం.

- పెట్టిన షరతులు ఇవే నట

జాతీయస్థాయిలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి వైపు అడుగులు వేయాలంటే.. ఏపీలో వైసీపీ ఇచ్చిన సీట్లను కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు తీసుకోవాలి. పవర్ షేరింగ్ ఉండకూడదు. తన మాటకు ఎదురు నిలవకూడదు. గతం మాదిరిగా వైసిపి పూర్తిగా స్వేచ్ఛగా పాలన చేయాలి. ప్రజా రంజక పాలన అందించాలి. సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయాలి. అందుకు ఒప్పుకుంటేనే కాంగ్రెస్ పార్టీతో చెలిమికి తాను ఒప్పుకుంటానని జగన్ ముక్కు సూటిగా చెప్పినట్లు సమాచారం. గతం మాదిరిగా ఢిల్లీ పెత్తనాన్ని సహించేది లేదని ముందుగానే తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ప్రత్యేక హోదాకు కూడా సమ్మతిస్తేనే కలిసేందుకు ఆలోచిస్తానని చెప్పినట్లు సమాచారం.

- షర్మిలను మార్చితేనే..

మరోవైపు ఏపీలో కాంగ్రెస్ నాయకత్వం మార్చాలన్నది మరో ప్రధానమైన డిమాండ్. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల ఉన్నారు. ఆమెతో చాలా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు జగన్. ఈ ఎన్నికల్లో వైసీపీ డ్యామేజ్ జరగడానికి ఆమె కారణమన్నది ఒక విశ్లేషణ. అయితే మొన్నటి వరకు ఒక ఎత్తు ఇప్పటివరకు ఒక ఎత్తు అని జగన్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి ఓడిపోయినా షర్మిల అదే పనిగా తనను టార్గెట్ చేయడానికి కాంగ్రెస్ పెద్దల వద్ద జగన్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఆమెను తప్పిస్తేనే తాను కాంగ్రెస్ తో కలుస్తానని షరతు పెట్టినట్లు సమాచారం. అయితే ఇవన్నీ బెంగళూరు కేంద్రంగా జరుగుతున్న చర్చలేనని ఒక రకమైన ప్రచారం అయితే నడుస్తోంది. అయితే ఇప్పటికిప్పుడు బిజెపి విషయంలో వ్యతిరేకంగా వెళ్లి.. లేనిపోని కష్టాలు తీర్చుకోకూడదని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే కొన్ని రోజులు పాటు వేచి చూసి అప్పుడు ఉన్న పరిస్థితులకు తగ్గట్టు నడుచుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. మరి ఇందులో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాలి.

ఈనెల 30న కేబినెట్ భేటీ

ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం చర్చించిన విషయం తెలిసిందే. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వివిధ రకాల పథకాలు రేషన్ కార్డుతో ముడిపడి ఉండటంతో రేషన్ కార్డుల జారీ కీలకంగా మారింది. ఇక తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులు కావడంతో రాష్ట్రంలో ఎంతో మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు తెలంగాణలో గతేడాది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటికే ప్రకటన చేసినా అందుకు సంబంధించి ఇంకా విధివిధానాలు ఖరారు చేయలేదు. రైతు భరోసా కోసం గత ఏడాదిగా రైతులు ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి పండగ తర్వాత రైతు భరోసా ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. అయితే ఎన్ని ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా ఇస్తారనే విధివిధానాలపై ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు.

కల్వర్టు పగిలి సంవత్సరాలు గడిచిన పట్టించుకోని గ్రామపంచాయతీ

ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వారు చేయాల్సిన పనులు సర్దార్ పెట్టకుండా టాక్సు వసూలు చేస్తున్నారు. పారిశుద్ధం పరిసరాల శుభ్రత కనీస అవసరాలు వాటి ని మరిచి పోతున్నారు. మురికి కాలువపై కల్వర్టు పగిలిపోయి సంవత్సరం గడుస్తున్న ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు మోతే గంగారెడ్డి, నల్ల సంతోష్ రెడ్డి లు ఇది ఎప్పుడు పునరుద్ధరణ చేస్తారోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్వర్టు పగిలిపోయి ఒక సంవత్సరం కావస్తుంది కాబట్టి నిత్యం ఎంతోమంది నడిచే దారి కాబట్టి దీన్ని తక్షణంగా రిపేర్ చేయించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు

క్రిస్మస్ సంబరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి

నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా బోర్గం లోని మోట్టడి రెడ్డి ఫంక్షన్ హాల్ లో,మోపాల్ మండలంలో ప్రభుత్వం ద్వారా జరిగే నియోజకవర్గ స్థాయి క్రిస్మస్ సెలబ్రేషన్ ప్రోగ్రామ్ లో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్మూర్ చిన్న బాలరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, క్రిస్టియన్ సోదరులు పాల్గొనడం జరిగింది.

సినిమా చూశాకే వెళ్తానని బన్నీ అన్నారు

ఏం జరిగిందో మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను కూడా మీడియాకు చూపించారు. ప్రత్యక్ష సాక్షి, డ్యూటీలో ఉన్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్ ద్వారా జరిగిన విషయాన్ని వెల్లడించారు. ఏసీపీ రమేష్ ఏం చెప్పారో ఆయన మాటల్లోనే 'అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌కు ముందు తెలియజేశాం. ఒక లేడీ చనిపోయారు ఓ పిల్లాడు తీవ్ర గాయాల పాలయ్యాడు పరిస్థితి కంట్రోల్‌లో లేదని చెప్పాం. మీకు ఇబ్బంది ఉంటుంది అని చెప్పాం. ముందు అల్లు అర్జున్ మేనేజర్ మమ్మల్ని కలవనివ్వలేదు. మేం అల్లు అర్జున్‌కు చెబుతామని సంతోష్ అన్నారు. కానీ వారు వెళ్లలేదు. అదే సమయంలో మా డీసీపీ సార్ వచ్చారు.డీసీపీ సార్ సూచనతో వాళ్లను నెట్టుకుంటూ నేను అల్లు అర్జున్ వద్దకు వెళ్లాను. అల్లు అర్జున్ చెవిలో చెప్పాను. ఓ లేడీ చనిపోయిదని పిల్లాడు గాయపడ్డాడని చెప్పాను. పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పోలీసులు రూట్ క్లియర్ చేశామని ఆయనకు చెప్పాం. అయినా అల్లు అర్జున్ వినిపించుకోలేదు. సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ అన్నారు. అప్పుడు మా డీసీపీ సార్‌కు చెప్పాం. అప్పుడు సార్, మేం మరోసారి లోపలికి వెళ్లాం. ఓ 10-15 నిమిషాలు టైం ఇచ్చాం. ఆ తర్వాత ఆయన్ను బయటకు తీసుకొచ్చాం. వాస్తవంగా జరిగింది ఇదే.' అని రమేష్ వెల్లడించారు. ఇక సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన పర్మిషన్ లెటర్‌పై కూడా పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. తాము థియేటర్ యాజమాన్యానికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు. లెటర్ ఓ వైపు మాత్రమే వైరల్ చేస్తున్నారు.

పర్మిషన్ లెటర్ వెనకాలే కుదరని రాసినట్లు స్టేషన్ ఎస్‌హెచ్‌వో రాజు నాయక్ వెల్లడించారు. తాను ఓరల్‌గా కూడా వారికి పర్మిషన్ లేదని చెప్పినట్లు తెలిపారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ సంధ్య థియేటర్ ఘటనలో ఇంకా ఏం కాలేదని ఇక ముందు ఇంకా చాలా ఉందని చెప్పారు. కేసు కోర్టులో ఉన్నందను ఇంతకు మించి వివరాలు వెల్లడించలేమని అన్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం ఇప్పడి వరకు అల్లు అర్జున్ చెప్పినదంతా అబద్ధమని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

సీటు లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి నిలబడి నిరనస

- కడపలో ఉద్రిక్త వాతావరణం

అమరావతి కడపలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వేదికపై మేయర్ సురేష్ బాబుకు మాత్రమే కార్పొరేషన్ సిబ్బంది కుర్చీ వేశారు. సీటు లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి నిలబడి నిరనస తెలిపారు. ఎమ్మెల్యే మాధవి భారీ అనుచర వర్గంతో ర్యాలీగా కడప కార్పొరేషన్ చేరుకున్నారు. కార్పొరేషన్ గేట్ వద్ద టిడిపి శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, టిడిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది.కాసేపట్లో కడప మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం కానుంది. కార్పొరేషన్ కార్యాలయం దగ్గర భారీగా పోలీసుల మోహరించారు. ముందస్తుగా మున్సిపల్ కార్పొరేషన్ దగ్గర 144 సెక్షన్ విధించారు. పోలీసులు ర్యాలీలు, సభలను పోలీసులు నిషేధించారు. వేదికపై కుర్చీకోసం వైసిపి, టిడిపి మధ్య యుద్ధం నడుస్తోంది. అప్పట్లో వాయిదాపడిన సమావేశాన్ని అధికారులు ఇవాళ నిర్వహిస్తున్నారు.

క్రిస్మస్ వేడుకలు 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నియోజకవర్గంలోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు, క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది.ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంది. భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి.హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలి.మత విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం.నిత్యనూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం.మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలి.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్న.ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువునువేడుకుంటున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అందరూ బాగుండాలి. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం.

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు

నరసరావుపేట : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నరసరావుపేట ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు స్థానిక మున్సిపల్ బంగ్లాలోని మీటింగ్ హాల్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మరియు ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు, నేషనల్ సెక్యూరిటీ డాక్టర్ శ్రీనిలత, స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి సత్యనారాయణ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మహిళా డైరెక్టర్ పూనూరి కృష్ణకుమారి, పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ లాజర్, జిల్లా సెక్రెటరీ షేక్ మస్తాన్వలి, కమిటీ సభ్యులు శిరీష, లిల్లీ, నూర్జహాన్, దావూరి జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులపరిరక్షణ 1986 లోనే చట్ట రూపు దాల్చిందన్నారు. ఆనాటి భారత రాష్ట్రపతి వినియోగదారుల రక్షణ చట్టం 1986 పై సంతకం చేసిన రోజుకి గుర్తుగా, ప్రతి సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన జాతీయ వినియోగదారులదినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో 5 రూపాయల వస్తువు నుంచి 5 లక్షల రూపాయల విలువైన వస్తు సేవల వరకు సంబంధించిన కేసులు వినియోగదారులు తాము నివసించే ప్రదేశంలోనిజిల్లా కమిషన్ లోనే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. 50 లక్షల విలువైన వస్తు సేవలకు సంబంధించిన కేసులు జిల్లా స్థాయిలో విచారిస్తారు అన్నారు. 50 లక్షల నుంచి 2 కోట్ల విలువ చేసే కేసులను రాష్ట్ర కమిషన్ లోవిచారిస్తారన్నారు. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్ను ఆశ్రయించాలన్నారు. బాధితులు ఆన్లైన్లో కూడా ఫిర్యాదు చేసుకునేందుకు ఈ –దాఖిల్ (ప్టబిబిజూబ://వజీజీఎప్తతిశ్రీ.నితిఇ.తిని)అనే వెబ్సైట్ / యాప్ అందుబాటులో ఉందన్నారు. నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ (ఔఅఉ) మొబైల్ యాప్ లో కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చు.అన్నారు. ఇందుకోసం 1915 లేదా 1800114000 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి సమస్య చెబితే వారు జిల్లా స్థాయి కమిషన్కు తెలియజేస్తారని కమిటీ సభ్యులు వివరించారు. వినియోగదారుల చట్టం లోప భూయిష్ట ఉత్పత్తులు, అసంతృప్తికరమైన సేవలో మరియు అనారోగ్యమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగ దారులకు రక్షణ కల్పిస్తుందినీ విజిలెన్స్ కమిటీ మెంబర్ యజ్ఞ నారాయణ తెలియజేశారు. ఈ సమాజంలో చిన్నపిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు ప్రతి ఒక్కరము వినియోగదారులమే అని అన్నారు. ప్రతిరోజు మనం ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి వస్తువుల్ని లేదా సేవల్ని పొందుతున్నామని అన్నారు.

కానీ కొన్ని సార్లు నష్టపోతూ ఉంటామని తెలియజేశారు. ఆ విషయం ఎవరికీ చెప్పాలి, ఆ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క వినియోగదారుడు బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి, జన జాగృతి మండలి ప్రెసిడెంట్ పిడతల రమాదేవి పాల్గొన్నారు. ముఖ్యంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నరసరావుపేట, మరియు రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని కాపాడండి

- కలెక్టరేట్ వద్ద సిపిఐ, సిపిఎం, ప్రజాసంఘాలు ధర్నా

నరసరావుపేట : పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ పిడుగురాళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం నరసరావుపేట కలెక్టరేట్ వద్ద కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని ఆక్రమించి కొందరు రోడ్డు వేశారన్నారు. అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అక్కినపల్లి బాలయ్య, కృష్ణ నాయక్, సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, కే ఎన్ పి ఎస్ నాయకులు కృష్ణ, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

- అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ధర్నా

- జీవో కాపీలను దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు

నరసరావుపేట : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేటలో గాంధీ పార్క్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత 26 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు దల్లేవాలు ప్రాణాలు కాపాడాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలని, అక్రమంగా నిర్బంధించిన నోయిడా గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి తక్షణమే విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కేరళ తరహాలో రుణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ద్వారా ద్రౌపది ముర్ము కి లేఖ పంపడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ,13 నెలలు పోరాటంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు ఉపసంహరించుకుంటున్నామని చెప్పిన వారు, నేడు దొడ్డిదారిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో వ్యవసాయం మొత్తాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేదానికోసం ప్రయత్నం చేయడం రైతులను వంచించటమేనని విమర్శించారు. అదేవిధంగా ఆహార సబ్సిడీ పై నగదు బదిలీని ప్రోత్సహించడం, ఆహార భద్రత దెబ్బతీయటంలో భాగంగా ఎఫ్సిఐ ని నిర్వీర్యం చేయటం, ఆహార సబ్సిడీని, ఎరువులు సబ్సిడీని గత మూడు సంవత్సరాలుగా తగ్గిస్తూ రావటం వ్యవసాయం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. కావున రైతాంగం ఐక్యంగా నిలబడి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కౌలు రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ, గత రైతాంగ పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరపకుండా, నేడు వ్యవసాయ మార్కెట్ల ను దెబ్బతీసి కార్పొరేట్లకు అప్పజెప్పే దానిలో భాగంగా ఈ విధానాన్నితీసుకురావడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ సిఫారసులు ప్రకారం గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, మరియు కేరళ తరహాలో రుణమాఫీ చట్టం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

లేకుంటే మరోసారి రైతాంగం ఢిల్లీ తరహా పోరాటం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.ఆల్ ఇండియా కిసాన్ మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తులు భారతదేశంలోవ్యవసాయాన్ని కబళించడానికి పూనుకొంటుందని దానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలకటం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన డిమాండ్లు పరిష్కారం చేసే దానికోసం కేంద్ర ప్రభుత్వంముందుకు రావాలని కోరారు.

ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్ బాష మాట్లాడుతూ డిసెంబర్ 9, 2021 నాడు కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు జరిపే దానికోసంవెంటనే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని చూసి కేంద్ర ప్రభుత్వ చర్యలను రైతాంగం ఐక్యంగా ఎదుర్కోవాలని, వీరికి పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, లక్షాధికారి నల్లపాటి రామారావు, వలి, సైదా,హరిబాబు, బోసు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు డిప్యూటీ మేయర్ అరెస్టు

గుంటూరు గుంటూరు డిప్యూటీ మేయర్, వైకాపా నేత నేత డైమండ్ బాబును పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టాభిపురం స్టేషన్ పరిధిలో ఇంటి స్థల వివాదం విషయంలో.... డైమండ్ బాబును పోలీసులు అరెస్ట్ చేశారు. డిప్యూటీ మేయర్ పదవిని అడ్డుపెట్టుకుని.... విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు డైమండ్ బాబు ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అరెస్టు చేసేందుకు వచ్చిన పోలీసులతో డైమండ్ బాబు వాగ్వాదానికి దిగారు.వారితో దురుసుగా ప్రవర్తించారు. ఆ తర్వాత పోలీసులు...వాహనంలో ఎక్కించుకుని...స్టేషన్ కి తరలించారు

విశాఖలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటన

విశాఖపట్నం మంత్రి రాంప్రసాద్ రెడ్డి విశాఖలో పర్యటించారు. కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. త్వరలో ఆర్టీసీలోకి 1400 కొత్త బస్సులు తెస్తున్నామని ప్రకటించారు. 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు తెచ్చే యోచనలో ఉన్నట్టు వివరించారు. కొత్త బస్సులతో పాటు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు.

విశాఖ సాగర్మాల కన్వెన్షన్లో రోజ్గార్ మేళా

- పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం విశాఖ సాగర్మాల కన్వెన్షన్లో రోజ్గార్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని వివిధ విభాగాల్లో ఎంపికైనా ఉద్యోగులకు అపాయింట్మెంట్ లెటర్లు పంపిణీ చేశారు. అన్ని రంగాల్లో ఏపీ టాప్లో ఉండాలని పిలుపు నిచ్చారు. ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేసిన ప్రతి ఒక్కరూ దేశ సేవ చేసినట్టేనని కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని హోం, తపాలా, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు తదితర విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు రోజ్ గార్ మేళాలో భాగంగా దేశవ్యాప్తంగా 71 వేల మంది యువకులకు ప్రధాని మోదీ నియామక పత్రాలను అందజేశారు. దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో ఈ రోజ్ గారి మేళా నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాలో ప్రధాని మోడీ వర్చువల్ గా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయా కేంద్రాల్లో కేంద్ర మంత్రులు ఉద్యోగ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. విశాఖలో నిర్వహించిన రోజ్ గారి మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్యోగులకు నియామక పత్రాలను అందించారు.

మహిళా లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయండి

- కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీమ్

విజయవాడ : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మరియు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపాటి దాసు, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్. లిల్లీమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మిషా ని కలిసి వినతిపత్రి ఇవ్వడం జరిగింది. వినతి పత్రంలో పేర్కొన్న విధంగా 2013 సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పని ప్రదేశాలలో మహిళా లైంగిక వేధింపుల నోరోధక ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ లు జిల్లాలో వేయాలని కోరారు. అ కమిటీ లో హక్కులపై పనిచేసే సోషల్ వర్కర్స్ ను మెంబెర్స్ గా వేయాలని వినతి పత్రమును ఇవ్వటం జరిగినది. కలెక్టర్ స్పందించి కమిటీలు వేస్తామని అన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్కు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీమ్ ధన్యవాదములు తెలిపారు.

గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు

కర్నూల్ : భారత దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన పివి నరసింహారావు గారని కర్నూలు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో భూసంస్కరణల చట్టం అమలు చేసి వందలాది ఎకరాలు కలిగివున్న భూస్వాముల నుంచి భూములను ఒకే చట్టం ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేట్టు చేశారని భూస్వాముల ఆగ్రహావేశాలను లెక్కచేయకుండా భూసేకరణ చట్టం పకడ్బందీగా అమలు చేసిన ధైర్యశాలి మన పివి గారని భూస్వాముల కుటుంబానికి చెందిన పీవీ తన పన్నెండు వందల ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంచారని పీవీ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పెత్తందార్లు అడవులలోని వన్యమృగాలను చంపడంతో చలించిపోయి వాటి సంరక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చారని, పీవీ సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించు కోవాలని భావించిన శ్రీమతి ఇందిరా గాంధీ ఆయనను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించారని, పివి శ్రీమతి ఇందిరా గాంధీ కి అత్యంత నమ్మకస్తుడిగా ఉన్నారని, ఎమర్జెన్సీ తర్వాత దేశమంతటా కాంగ్రెస్ ఓడిపోయినా మన రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ జెండా రెపరెప లాడించాడని నాడు రాష్ట్రంలో 42 పార్లమెంటు స్థానాల్లో 41 స్థానాలు కాంగ్రెస్కు రావడం వెనుక పివి పాత్ర కీలకమని, ఇందిరా గాంధీ హయాంలో తన బహుముఖ ప్రతిభ సామర్థ్యాన్ని అంతర్జాతీయ దౌత్యానికి ఉపయోగించారని ఆయన సేవలను జిలాని భాష కొనియాడారు అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆరు మాసాల్లో నంద్యాల పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందిన ఘనత మన పివి కి దక్కుతుందని, భారత ప్రధానిగా ఉన్న కాలంలో దేశంలో ఎన్నో రాజకీయ ఆర్థిక సామాజిక మలుపులు చోటు చేసుకున్నాయని దివాలా తీసే స్థాయికి చేరుకున్న ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించి సంస్కరణలకు బీజం వేశారని అందుకే పీవీని దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పిలుస్తారని, దేశాన్ని ఏలిన ఏకైక తెలుగు వాడిగా చరిత్రకెక్కిన పీవీ గొప్పతనం గురించి ప్రసంగించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, ఎన్ సి బజారన్న, సయ్యద్ నవీద్, ఎస్ ప్రమీల, షేక్ ఖాజా హుస్సేన్, ఈ లాజరస్, డివి సాంబశివుడు, బి సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్, వెల్దుర్తి శేషయ్య, అబ్దుల్ హై, అక్బర్, మిన్నెలా హుస్సేన్, ఐఎన్ టియుసి ఆర్ ప్రతాప్ మహిళా కాంగ్రెస్ మల్లేశ్వరి, శ్రీలత, రమణమ్మ, ఈశ్వరి, రుక్సానా మొదలగు వారు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..



కొలిమిగుండ్ల : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం లోని కొలిమిగుండ్ల మండలంలో ఉన్న బందర్ల పల్లె చెక్పోస్ట్ వద్ద మైనింగ్ అధికారులు నాపరాలపై విధించిన కన్సీడరేషన్ రుసుమును తొలగించాలని గత ఐదు రోజుల నుండి గనుల యజమానులు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విషయం తెలుసుకున్న రోడ్ల భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దీక్ష సభకు చేరుకొని దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వారికి మద్దతు తెలిపారు. గనుల యజమానుల సమస్యలను మైనింగ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా మాట్లాడతానని వారికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఉగ్రసేనారెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇంకా నాయకులు కార్యకర్తలు గనుల యజమానులు పాల్గొన్నారు.

సంపాదకీయం

టాలీవుడ్ వర్సెస్ సర్కార్...

సంధ్య థియేటర్ తొక్కిసలాట పెద్ద దుమారాన్నే రేపుతోంది. అల్లు అర్జున్ అరెస్ట్, అనంతరం పరిణామాలు టాలీవుడ్ వర్సెస్ ప్రభుత్వం అన్నట్లు మారుతున్నాయి. అయితే గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దక్షిణ భారతదేశంలో సినీ పరిశ్రమకు రాజకీయాలకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి చక్రం తిప్పిన వారు ఎందరో ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, జయలలిత సీఎంలు అయితే...చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్, రోజా, ఉదయనిధి స్టాలిన్....ఇలా ఎంతో మంది కీలక పదవులు నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు కొని ఇప్పటి తెలుగు రాష్ట్రాల వరకూ సినీపరిశ్రమ, రాజకీయ నేతల మధ్య పెద్ద యుద్ధాలే జరిగాయి. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సూపర్ స్టార్ కృష్ణతో ఆయనకు రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఇటీవల పరిస్థితులు చూస్తుంటే సినీ పరిశ్రమ సైతం రాజకీయ పార్టీలకనుగుణంగా మద్దతు పలుకుతున్నాయని తెలుస్తోంది.సినీ పెద్దలు టీడీపీకి మద్దతుగా ఉండేవారు. ఇప్పటికీ కొందరు బహిరంగంగానే తమ మద్దతు తెలుపుతుంటారు. ఎన్టీఆర్ సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఆరు నెలల్లో సీఎం కావడంతో... ఆయనకు దగ్గరి వారంతా టీడీపీగా మద్దతుగా ఉండేవారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీ చంద్రబాబు చేతుల్లోకి వచ్చిన తర్వాత కూడా...సినీ పెద్దల మద్దతు కొనసాగింది. నేటికీ ఆ సంబంధాలను చంద్రబాబు కొనసాగిస్తుంటారు. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమ రాజకీయ పార్టీల వారీగా విడిపోయింది. టీడీపీ, వైసీపీ, జనసేనకు మద్దతుగా విడిపోయారు. ఎక్కువ మంది టీడీపీకి మద్దతుగా ఉన్నా..బయటపడేవారు కాదు. అయితే టీడీపీ ఏపీకి షిఫ్ట్ అవ్వడంతో...తెలంగాణలో ఎవరికి మద్దతుగా ఉండాలనే డైలమా సినీ పెద్దల్లో ఉండేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడంతో తెలంగాణలో బీఆర్ఎస్ మద్దతుగా సినీ పరిశ్రమ ఉండేదని బహిరంగ రహస్యం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సినీ ప్రముఖుల మద్దతు ఉంటుందనేది వాస్తవంమెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లో అంతగా రాణించలేకపోవడం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడం చకచకా జరిగిపోయాయి. ఈ పరిస్థితులను పరిశీలించిన పవన్ కల్యాణ్...రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. జనసేన పేరిట పార్టీ పెట్టారు. దీంతో మెగాఫ్యాన్స్ మద్దతు పవన్ పార్టీకి చేరింది. సినీ పరిశ్రమలో చిరంజీవి మద్దతుదారుల్లో కొందరు జనసేనకు మద్దతుగా నిలిచారు. ఇదంతా బాగానే ఉన్నా....2019 ఎన్నికల్లో వైసీపీ విజయంతో సీన్ రివర్స్ అయ్యింది. ఏపీలో పవన్ కల్యాణ్ అడ్డుకునేందుకు వైసీపీ విశ్వప్రయత్నాలు చేసింది. పవన్ కల్యాణ్ సినిమాలను అడ్డుకునేందుకు టికెట్ రేట్లను భారీగా తగ్గించారనే విమర్శలు వచ్చాయి. సామాన్యుడికి అందుబాటులో టికెట్ ధరలు పేరిట చట్టాలు చేసి...థియేటర్ల వద్ద అధికారులను పహారా పెట్టిన పరిస్థితులు సైతం చూశాం. సినీ పరిశ్రమ నుంచే కొందరిని రంగంలోకి దింపి పవన్ కల్యాణ్ పై ముప్పేట దాడి చేయించేవారు. పవన్ కల్యాణ్ కూటమితో జతకట్టడంతో...సినీ పరిశ్రమ నుంచి ఆయనకు మరింత మద్దతు పెరిగిందనే చెప్పాలి. టికెట్ల ధరలు తగ్గించడంపై అప్పట్లో సంచలనం అయ్యింది. పవన్ కల్యాణ్ లక్ష్యంగా వైఎస్ జగన్ ఈ విధంగా చేశారని సినీ పెద్దలు బహిరంగంగానే విమర్శించారు. వైఎస్ జగన్ పవన్ ను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారనేది బహిరంగ రహస్యం.ఇక తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఓడిపోవడం...కాంగ్రెస్ అధికారంలో రావడం జరిగిపోయాయి. ఇన్నాళ్లు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న సినీ ప్రముఖులు...కాంగ్రెస్ కు అంత తొందరగా షిఫ్ట్ అవ్వలేదనే చెప్పుకోవాలి. సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ వివాదాస్పద కామెంట్స్...కాంగ్రెస్ ప్రభుత్వంపై టాలీవుడ్ కి ఆగ్రహం తెప్పించాయనే చెప్పాలి. ఇక తాజాగా అల్లు అర్జున్ వివాదంతో తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ కి మధ్య మరింత గ్యాప్ పెంచాయి. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై సీరియస్ అయిన తెలంగాణ ప్రభుత్వం...అల్లు అర్జున్ పై చర్యలు తీసుకుంది. అరెస్టు వరకు వెళ్లడం, హైకోర్టు బెయిల్ తో అల్లు అర్జున్ బయటపడడం జరిగాయి. తాజాగా ఈ వివాదాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి అగ్నికి మరింత ఆజ్యం పోయారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తన తప్పులేదని చెప్పుకున్నారు.నంది అవార్డుల తరహాలో తెలంగాణలో గద్దర్ అవార్డులు ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ అంశంపై సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదు. మధ్యలో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి స్పందించినప్పటికీ విషయం ముందుకు వెళ్లలేదు. మంత్రి కొండా సురేఖ వివాదంలో సినీ పరిశ్రమ మొత్తం ఏకమవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్త ఇబ్బందిగా మారింది. దీంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇరుకున పెట్టేందుకు మరో అంశం దొరికింది. ఈ క్రమంలో పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోవడం, కేటీఆర్ ఈ విషయాన్ని మీడియా ముందు పదేపదే ప్రస్తావించడం ఇలా...అనేక కారణాలు టాలీవుడ్ లో పెద్ద దుమారాన్నే రేపాయి.

సంధ్య థియేటర్ తొక్కిసలాట నేపథ్యంలో ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రభావం సంక్రాంతి రానున్న భారీ బడ్జెట్ సినిమాలపై పడనుంది. టాలీవుడ్, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన గ్యాప్ ను తగ్గించేందుకు సినీ పెద్దలు చొరవ చూపుతారా? ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో వేచిచూడాలి.

బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీకి

పూర్వ వైభవం దిశగా అడుగులు

- ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు సాగుతున్న టిడిపి నేతలు

బద్వేలు బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి లు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు ఆయా మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతూ పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి మండలంలో ను, గ్రామాల్లోను దీటుగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యా కమిటీ చైర్మన్ ల ఎంపికలో తమదైన శైలిలో వ్యూహ రచన గావించారు. రితీష్ రెడ్డి తన తాత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. వైసిపి హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసే దిశగా చర్యలు చేపడుతూ మరోవైపు తెలుగుదేశం పార్టీకి గౌరవం పెంచేదిశగా కార్యకర్తలు నడవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తూనే వస్తున్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన తాను ముందు ఉంటానంటూ.. చేపడుతున్న చర్యల్లో భాగంగా ఏర్పడుతున్న పలు అపోహలను తుడిచిపెట్టే దిశగా రితీష్ రెడ్డి కార్యాచరణను చేపట్టారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గాను తల్లి విజయమ్మ తో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ గ్రామస్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా బూతు స్థాయిలో కూడా పార్టీ సభ్యత్వాన్ని పెంపొందించేలా బూత్ కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతున్నారు. జిల్లాస్థాయిలో సభ్యత్వ నమోదులో బద్వేలును కూడా ముందువరుసలో ఉండేలా చేస్తూ ..మరోపక్క నీటి సంఘాల చైర్మన్ల ల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరుపుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కళకళలాడుతున్నదని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు.కూటమి నాయకులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్న రితీష్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో.. తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని సొంతం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటినుంచే కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు

ధర్మ జాగరణ ఆధ్వర్యంలో 25న దీపాలంకరణ

హైదరాబాద్ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఈ నెల 25న నాగోల్ బండ్లగూడ లోని సర్వే నెంబర్ 58లో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బండ్లగూడ ప్రముఖ్ శనగల సునీల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు ధర్మ ప్రచారకులు సనాతన ధర్మాన్ని విశ్వావ్యాపితం చేయటానికి కంకణ బద్ధు లైన రాధా మనోహర్ దాస్ గురూజీ ముఖ్య అతిథిగా హాజరువుతున్నట్టు అయన పేర్కొన్నారు ఈ సందర్భంగా అయన ఆ ప్రాంతంలోని ప్రతీ ఇంటికి వెళ్లి దీపాలంకరణ చేస్తారని చెప్పారు కార్యక్రమం లో హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సునీల్ శర్మ విజ్ఞప్తి చేశారు

బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

- పలు ఇళ్లను ఢీకొట్టిన విమానం...

- పది మంది ప్రయాణికులు మృతి

బ్రెజిల్ డిసెంబర్ 23 బ్రెజిల్‌లో ఘోర విమా న ప్రమాదం జరిగింది. గ్రామడో గ్రామంలో విమానం పలు ఇళ్లను ఢీకొట్టిన అనంతరం కూలిపోవడంతో పది మంది ప్రయాణికులు చనిపోయారు. ఈ ప్రమాదంలో 15 మంది గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. విమానం తొలుత ఓ భవనంలో దూసుకెళ్లిన అనంతరం ఇళ్లను ఢీకొడుతూ చివరగా ఫర్నీచర్ దూకాణంలో ఆగింది. విమానంలో ప్రయాణికులు ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఇళ్లలో ఉన్న 15 మంది గాయపడ్డారు. గ్రామడో గ్రామం పర్యాటకంగా ప్రసిద్ధి చెందింది. క్రిస్మస్ వేడుకలు జరుగుతుండగా ఈ ఘటన జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

బాలల వికాసానికి దోహదం...

దోహదం...

కాకినాడ విద్యార్థులకు చిన్ననాటి నుండి గ్రామంలో ఉన్న అభివృద్ధి విద్యా విధానంపై అవగాహన కల్పించడంతో బాలల వికాసానికి గ్రామ సభలు దోహదం చేస్తాయని గ్రామ ప్రత్యేక అధికారి ఇఓ పి ఆర్ డి ఎమ్మెస్ ఎన్ ఆంజనేయులు గ్రామ కార్యదర్శి పిడుగు పాండురంగారావు పేర్కొన్నారు. శనివారం నాడు కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బాలల గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ప్రత్యేక అధికారి ఆంజనేయులు, అధ్యక్షతగా పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యతోపాటు మంచి నడవడికను నేర్పేందుకుగాను గ్రామసభలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయితీ గ్రామ సభలకు ముందు బాలల గ్రామసభ, మహిళల గ్రామసభ అంటూ పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం పాలనా విధానాన్ని స్వర్ణ యుగముగా భావించవచ్చున్నారు. గ్రామ సభలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.

పంచాయతీ గ్రామసభల్లో బాలలకు,మహిళలకు కూడా బడ్జెట్ కేటాయింపులు చేరడం జరుగుతుందన్నారు. తీర్మానంశాలను ప్రతిపాదించారు ముందుగా గ్రామ సభలో పిల్లల భాగస్వామ్యం, పిల్లల హక్కులు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిరోధించడం, దివ్యాంగుల, వికలాంగుల, వృద్ధుల పట్ల సముచితంగా ఉండడం, బాలల ఆరోగ్యం పై శ్రద్ధ, పిల్లల అక్రమ రవాణా నియంత్రణ, విద్యార్థుల సత్ప్రవర్తంతో మెలిగేందుకు సూచనలు అంశాలపై చర్చించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి సోషల్ వెల్ఫేర్ అవేర్నెస్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థి దశలో చిన్న చిన్న ఆనందాలకు లోనై తల్లిదండ్రులను మోసం చేస్తూ చదువును పై శ్రద్ధ పెట్టకుండా నేటి సమాజంలో జరుగుతున్న యదార్థ సంఘటన వివరించారు. తల్లితండ్రులను ఉపాధ్యాయులను గ్రామంలో ఉన్న పెద్దలను గౌరవిస్తూ విద్యార్థి దశలోనే సత్ప్రవర్తనతో నడుచుకుంటే రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చని చక్కనైన విశ్లేషణ ఇవ్వడంతో విద్యార్థులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం ఉద్యోగులు కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కుండల మణికంఠ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గంటా ప్రసాద్, జనసేన పార్టీ రూరల్ మండల కార్యదర్శి గేదెల చిన్నారావు, వెంకటేశ్వరరావు, విద్య కమిటీ వైస్ చైర్మన్ రమణి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయగిరి స్కూలు పరిశీలించిన కలెక్టర్

భువనగిరి భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేసారు. వంటను పరిశీలించారు . వంటలో సరిపడా పప్పు ఉ కూరగాయలు వేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిటీ ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు.

హెడ్ మాస్టర్ కి షోకాస్ నోటీస్ జారీచేశారు. ఫుడ్ కమిటీ టీచర్ కి షోకాస్ నోటీస్ జారీచేశారు . వంట సామాను పరిశీలించారు . ఉప్పు మరియు కారం పొడి డాబాలు కూడా శుభ్రగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. గవర్నమెంట్ ఇచ్చిన మెనూ ప్రకారం కాకుండా మీ ఇష్టం వచ్చిన మెనూ పెడితే చర్యలు తప్పవన్నారు. హెడ్ మాస్టర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చూపించాలన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

యువత కొత్త ఆలోచనలు చేయాలి

సిద్దిపేట యువత సరికొత్తగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఏ దేశనికైనా యువతే బలమన్నారు. జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. ఏబీవీపీ జాతీయ వికాసం కోసం పనిచేస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే ఎంతోమంది గొప్ప గొప్ప లీడర్లుగా ఎదిగారన్నారు. వివేకానందుని లక్ష్యం వైపు యువత పయనించాలని సూచించారు. కలలు కనడంతోనే సరిపెట్టుకోకుండ దాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మహాసభలు మూడు రోజులపాటు కొనసాగుతాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా జాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాంబాబు ఎన్నికయ్యారు.

ఉరితాళ్లతో నిరసన

ఆదిలాబాద్ ఇచ్చోడ మండలం ముఖరా(కె) గ్రామంలో రుణమాఫీ ఇంకెప్పుడంటూ మాజీ సర్పంచ్ వినూత్న నిరసనకు దిగాడు. మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపిటిసి సుభాష్ పలువురు రైతులతో కలిసి ఉరితాళ్ళు బిగించుకుని నిరసన తెలిపారు. రుణమాఫి చేయకుండా, రైతు బంధు వేయకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తున్నాడంటూ నిరసనకు దిగారు. వెంటనే రుణమాఫీకానిరైతులకు రుణమాఫీ చేసి, రైతు బందు డబ్బులు వేయాలని డిమాండ్ చేసారు...

అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యురాలు అరెస్ట్

జగిత్యాల జగిత్యాల డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డిఎస్పీ రఘుచందర్ ప్రెస్ మీట్ మాట్లాడుతు వారం రోజుల క్రితం జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో జరిగిన చోరీ కేసులో 37 తులాల బంగారం దొంగతనం జరుగగా నేరస్థులను నలుగురు మహారాష్ట్రలోని నాగపూర్ చెందిన వారుగా గుర్తించి అందులో ఒకరిని అరెస్ట్ చేశామని మిగితా ముగ్గురు నేరస్తులు పరారి లో ఉన్నారని తెలిపారు. ముఠాలోని సభ్యురాలు నుండి 37 తులాల బంగారం కు గాను 31 తులాల బంగారం రికవరీ చేశామని మిగితా 7 తులాల బంగారం, ముగ్గురు నేరస్థులను త్వరలో పట్టుకుంటమని తెలిపారు.

విద్యార్థినిలపై ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన దేహశుద్ధి

మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం సంక్రం నాయక్ తండా లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని లపై ఉపాద్యాయుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు.. విద్యార్థినులకు మొబైల్ ఫోన్ లో నీలి చిత్రాలు చూపిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తునీడటంతో విద్యార్థులు తల్లి తండ్రులకు పిర్యాదు చేశారు.. పాఠశాలకు చేరుకున్న తల్లి తండ్రులు ఉపాధ్యాయుడికి దేహ శుద్ధి చేసి ఉపాధ్యాయుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు.ఉపాధ్యాయుడి వ్యవహారాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు..

జోగిపేట ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన

సంగారెడ్డి ఆందోల్ మండల్ జోగిపేటలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళలు, యువత ధర్నా కు దిగారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఎక్సైజ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు..

సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో

ఉచిత షుగర్ పరీక్షలు

- సేవా కార్యక్రమలు చేయడం చాలా అభినందనియం

- ఏస్ ఓ టు జీఎం రఘుపతి

కమాన్ పూర్ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి యువబలగం రామగుండం రీజియన్ వారి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి మైదానం నందు ఉదయం 7గంటలకు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిచే దాదాపు వంద మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి వారికి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్జీ త్రీ ఏరియా ఎస్ ఓ టు జిఎం రఘుపతి మాట్లాడుతూ సింగరేణి లో పనిచేసే యువ కార్మికులు అటు రక్షణ కూడిన ఉత్పత్తి లో కృషి చేయడంతో పాటు, సామాజిక బాధ్యతగా కార్మికులు అంత ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల ఒక వంద రూపాయలు జామచేస్తూ వచ్చిన మొత్తమును సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం చాలా సంతోషకరమైన విషయము అని, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శరణ్య గారిని అభినందిస్తూ, సింగరేణి యువ బలగం టీం సభ్యులు గతంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసరవస్తువులు, ఒక కాంట్రాక్టు కార్మికుడికి వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం, అలాగే ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో ఈ యొక్క బృందం సంఖ్య పెరిగి ఇంకా ఉన్నతమైన సేవ కార్యక్రమాలు చేయాలని సింగరేణి యువ బలగం టీం సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ యె?క్క బృందానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్,సంతోష్, శేషీ కుమార్, మారుతి,బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గజానికి 81 వేలు,...

హైదరాబాద్ : నగరంలో మెట్రో రైలు నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే.. మెట్రో మార్గాలను నిర్ణయించగా, అక్కడ సేకరించనున్న ఆస్తులకు సంబంధించిన ఆస్తులకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో మార్గంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనున్న ఆస్తులకు చెల్లించాల్సిన పరిహారంపై హైదరాబాద్ కలెక్టర్ నిర్ణయం ప్రకటించారు. దీంతో.. మెట్రో మార్గంలో నిర్మాణాలకు మరో ముందడుగు పడినట్లు అయ్యింది.ఓల్డ్ సిటీలో మెట్రో మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ వేగవంతం అయిందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హెచ్ ఏ ఎం ఎల్ అధికారులు ప్రభావిత ఆస్తుల యజమానులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారని తెలిపారు. తదనుగుణంగా.. సేకరించే ఆస్తుల నష్టపరిహారం చదరపు గజానికి రూ.81,000/- గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు.. ఆస్తులకు చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు.ఫేజ్-2లో భాగంగా.. కారిడార్ ఎఎ- ఎమ్ జీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 800 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని తెలిపిన అధికారులు.. వాటిని సేకరించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత ఆస్తుల యజమానులతో చర్చలు జరిపి ఒక చదరపు గజానికి రు.81,000/- మేర చెల్లింపులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే.. చాలా మంది ఈ ఒప్పందానికి అంగీకరించారని తెలిపిన అధికారులు.. వారంతా మెట్రో భవన్, రసూల్ పురా, బేగంపేట్ లోని కార్యాలయాలకు వెళ్లి అంగీకార పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. యజమానుల అంగీకారం తర్వాత పదిరోజుల్లోనే నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందిస్తామని తెలిపారు.మిగిలిన ఆస్తుల యజమానులు కూడా వీలైనంత త్వరలో తమ అంగీకార పత్రాలను ఊంఓఒ కార్యాలయానికి అందజేస్తే వారికి కూడా నష్టపరిహారాన్ని చెక్కుల ద్వారా చెల్లిస్తామని ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మెట్రో విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని ధృడ నిశ్చయంతో ఉన్నారని అందుకు అనుగుణంగా పాత నగరంలో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నామని తెలిపారు.మెట్రో ప్రయాణికుల కోసం ప్రత్యేక ధరలతో ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించడానికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్‌తో.. రాపిడో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలలో ఇదొక ముఖ్యమైన చొరవ అని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ప్రయాణీకులను తమ గమ్యాలకు చేర్చే రాపిడో లాంటి వాహన సేవలు మహిళలకు కూడా తగు ప్రాధాన్యత కల్పించి, వారిని కూడా పైలట్ లుగా భాగస్వామ్యులయ్యేలా కృషి చేయాలని సూచించారు. దీని వల్ల మహిళలలో భద్రత భావం పెరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

ఖమ్మంలో డిజిటల్ అరెస్ట్

ఖమ్మం: దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సంపన్నులు, రిటైర్డ్ ఉద్యోగులు, వృద్ధులనే టార్గెట్‌గా పెట్టుకుంటున్నారు. గాలమేసి డబ్బులు కొట్టేస్తున్నారు. ఈ మధ్య డిజిటల్ అరెస్టు అంటూ చెలరేగిపోతున్నారు. బాధితులకు లక్షల్లో కుచ్చిటోపి పెడుతున్నారు. తాజాగా అలాంటిదే మరొకటి జరిగింది. తెలంగాణలో డిజిటల్ అరెస్ట్ వెలుగులోకి వచ్చింది. ఓ బాధితుడు కేటుగాళ్ల వలలో పడి సుమారు రూ.15 లక్షలు పోగొట్టుకున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన ఓ వ్యక్తికి సైబర్ కేటుగాళ్ల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. మీ పేరు మీద శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వేర్వేరు ప్రాంతాలకు ఐదు టికెట్లు బుక్ అయ్యాయని బాధితుడికి అవతల వ్యక్తి తెలిపాడు. అంతేకాకుండా ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాలకు టికెట్ ఎందుకు బుక్ చేసుకున్నారంటూ వరుస ప్రశ్నలు అడిగాడు. అయితే తాను ఎక్కడికీ టికెట్ బుక్ చేయలేదని బాధితుడు చెప్పాడు. అనంతరం ఆ కేటుగాడు బాధితుడి వాట్సాప్ నెంబర్‌కు వీడియో కాల్ చేశాడు. తాము సీబీఐ అధికారులమంటూ వీడియో కాల్ ద్వారా బాధితున్ని నమ్మించాడు. ఆపై మీ పేరు మీద ఢిల్లీలో అకౌంట్ ఉందని హవాలా, మనీ లాండరింగ్, డ్రగ్స్ లావాదేవీలన్నీ సదరు అకౌంట్ నుంచి జరుగుతున్నట్లు గుర్తించామని సైబర్ నేరగాళ్లు బాధితుడికి చెప్పి భయపెట్టారు. అక్కడితో ఆగకుండా ఇదే కేసుకు సంబంధించి ఓ వ్యక్తిని సైతం అరెస్ట్ చేశామని మరింత చెమటలు పట్టించారు. అరెస్టు చేసిన వ్యక్తి వద్ద నుంచి లభించిన కీలక డాక్యుమెంట్స్ ఆధారంగా మిమ్మల్ని విచారిస్తున్నామని బాధితుడిని వణికించారు. సదరు కేసు రిపోర్ట్స్ ను కూడా వాట్సాప్ లో పంపించి బాధితుడిని భయాందోళనకు గురిచేశారు. అలాగే ఈ విషయాన్ని బాధితుడు ఎవరికీ చెప్పకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని ఈ కేసు వివరాలను బయటికి వెల్లడిస్తే తక్షణమే అదుపులోకి తీసుకుంటామంటూ బెదిరించారు. బాధితుడి పేరు మీద సుప్రీం ధర్మాసనం అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని నేరగాళ్లు భయాందోళనకు గురిచేశారు. దీంతో బాధితుడు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. వెంటనే స్పందించాడు. తాను ఏ తప్పూ చేయలేదని తనను కాపాడాలని అధికారుల ముసుగులో ఉన్న సైబర్ నేరగాళ్లను వేడుకున్నాడు. ఇక ఇదే అదునుగా భావించిన కేటుగాళ్లు.. తాము చెప్పిన విధంగా చేస్తే కేసు నుంచి తప్పించుకోవచ్చని బాధితున్ని నమ్మించారు. మొదట బాధితుడి బ్యాంకు అకౌంట్, బ్యాలెన్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తదనంతరం ఉన్నతాధికారులను మ్యానేజ్ చేయడానికి.. కేసు ఉపసంహరించుకోవడానికి రూ.15 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో వెంటనే నేరగాళ్లు అడిగిన రూ.15లక్షలు నగదును బాధితుడు వారి అకౌంట్లకు ట్రాన్స్ఫర్ చేశాడు. అక్కడితో నేరగాళ్లు ఆగలేదు. బాధితుడి బ్యాంకు ఫిక్స్ డిపాజిట్స్‌ను సైతం విత్ డ్రా చేయించారు. ఇక సరిగ్గా అదే సమయంలో బాధితుడి ఇంటికి బంధువులు రావడంతో విషయం తెలిసింది. వెంటనే అప్రమత్తమై పోలీసులను సంప్రదించారు. దీనిపై ఖమ్మం జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఏడాది 274 కోట్లు... హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది సైబర్ నేరాలకు గురైన బాధితులు రూ.297 కోట్లు పోగొట్టుకున్నారని కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. చాలామంది పరువు పోతుందని ఫిర్యాదు చేసేందుకు కూడా ముందుకు రావడం లేదని చెప్పారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. డయల్ 100కి వస్తున్న ఫిర్యాదులపై స్పందన పెరిగింది. ఫిర్యాదులు వచ్చిన తర్వాత ఘటనాస్థలానికి వెళ్లే సమయం కూడా బాగా తగ్గింది. రాత్రిపూట కూడా పోలీసుల గస్తీ పెంచాం. ధ్వని కాలుష్యంపై తాము తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి మద్దతు వస్తోంది. డిజే సౌండ్‌లపై పలుసార్లు కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయి. గతేడాదితో పోల్చి చూస్తే ఈసారి 45 శాతం ఎఫ్ఐఆర్‌లు పెరిగాయి. పెరిగిన వాటిలో చిన్నచిన్న చోరీలు, యాక్సిడెంట్ కేసులున్నాయి. గతంలో చిన్న ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేది కాదు. ఇప్పుడు ప్రతీ చిన్న నేరానికి ఎఫ్ఐఆర్ నమోదైంది. అందుకే కేసుల సంఖ్య పెరిగింది. ఇక కిడ్నాప్ కేసులు 85 శాతం పెరిగాయి. సెల్‌ఫోన్ల చోరీల సంఖ్య కూడా పెరిగింది. సైబర్ నేరాల వలలో పడి కేటుగాళ్ల చేతిలో డబ్బు పోగొట్టుకున్నవాళ్ల సంఖ్య పెరుగుతోంది. ప్రజల్లో ఎంత అవగాహన కల్పించినా కూడా మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉన్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు అనగానే చాలామంది డబ్బులు పోగొట్టుకుంటున్నారు. పెట్టుబడుల విషయంలో కూడా చాలామంది మోసపోతున్నారు.గతేడాది కంటే ఈసారి 91 శాతం ఎక్కువగా డబ్బులు పోగొట్టుకున్నారు. కరెంట్ ఖాతాల నుంచే సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయి. ఎలాంటి విచారణ లేకుండానే కొందరికి బ్యాంక్ సిబ్బంది కరెంట్ ఖాతాలు ఇస్తున్నారు. అంతేకాదు కొందరు బ్యాంకు సిబ్బంది సైబర్ నేరగాళ్లకు కూడా సహకరిస్తున్నారని" సీవీ ఆనంద్ చెప్పారు.

బిజివేముల వీరారెడ్డి కాలనీనీ ప్రారంభించిన విజయమ్మ రవికుమార్ రెడ్డిలు

బద్వేలు కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డు నోబుల్ స్కూల్ సమీపంలో బిజీ వేముల వీరారెడ్డి పేరుతో బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కొని రెడ్డి రవికుమార్ రెడ్డిల చేతుల మీదుగా బిజివేముల వీరారెడ్డి కాలనీకి శంకుస్థాపన చేశారు... ఈ కార్యక్రమానికి కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... దివంగత బిజివేముల వీరారెడ్డి పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులకు గాను గుర్తుగా ఆ కాలనీవాసులు బిజీ వేముల వీరారెడ్డి పేరు పెట్టడం ఎంతో హర్షించరాదగ్గ విషయమని వారు పేర్కొన్నారు కార్యక్రమాల్లో బిజెపి నాయకుడు బొజ్జ రోషన్న బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి మాజీ

దిశా, దశ లేకుండా కమలం,...

హైదరాబాద్ : శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు.ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్ గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజాసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోకపోడం పార్టీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది.అధిష్టానం కేవలం పైడీ రాకేష్ రెడ్డి, రాజాసింగ్ ల అభిప్రాయాలు మాత్రమే వారికి పదవి ప్రతిపాదన పెట్టిన సందర్భంగా పార్టీ పెద్దలకి, వారికి మధ్య చర్చ జరిగిందంటున్నారు. పైడి రాకేష్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి అధిష్టానం ఆఫర్ చేస్తే.. ఆయన నిరాకరించారంట. అధ్యక్ష పదవి ఇస్తానంటే కేవలం మూడు జిల్లాలకే ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వాలని అడిగారంట. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని, సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట.అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమేంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుండటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా? అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

సిద్దిపేట రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ మను చౌదరి.. ఇంచార్జ్ సీపీ అకిల్ మహాజన్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ అనంతరం ఐడీఓసీ మొదటి అంతస్తులోని స్టేట్ ఛాంబర్ లో తేనేటి విందును స్వీకరించి కలెక్టర్, సీపీ లతో ముచ్చటించారు. అనంతరం ఐడిఓసి నుండి సిడిపేట రూరల్ యంపీడిఒ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి, 43వ రాష్ట్ర మహాసభ కార్యస్థలికి బయలు దేరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఎస్పీ.. ఇన్చార్జి సిపి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ పర్యటన సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సంచలనం సృష్టించిన ఎన్ హెచ్ 44 దారి దోపిడి కేసును ఛేదించిన పోలీసులు

- బంగారం, 3సెల్ ఫోన్లు, 2 బైకుల స్వాధీనం

- పోలీసు బృందాలను అభినందించిన ఐజి,ఎస్పీ

వనపర్తి వనపర్తి 22-డిసెంబర్ : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హైవే 44దారి దోపిడీ సంఘటనను సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2రోజుల్లో ఛేదించి శభాష్ అనిపించుకొన్నారు. వివరాలు మల్టీజోన్- ఎఏ ఐజి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. పిర్యాదుదారురాలు ఆమె కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి ఈనెల 13 నాడు మారుతి ఏరిటీగా కారులో మధ్యాహ్నం తమ గ్రామం నుండి బయలుదేరి, తిరుపతి, అరుణాచలం తీర్థయాత్రలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో 18 తేదిన జు వేకువజామున 2 గం. పెబ్బేర్ గ్రామ శివారులోని ఔజ-44 రోడ్ పై వాహనములు నిలుపుస్థలంలో తమ వాహనాన్ని నిలిపి, నిద్రపోయారు. ఉదయం 02:50 గంటల సమయంలో, గుర్తుతెలియని కొందరు వ్యక్తులు వారి కారుపై రాళ్ళతో దాడిచేసి, అద్దాలను పగులగొట్టి, వారిని రక్తగాయాలు అయ్యేలా రాళ్ళతో కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మహిళల మెడలలోని బంగారు పుస్తెలతాళ్లను, నల్లపూసల గొలుసులను దోపిడీ చేశారు. అంతేకాక కారుకు ఉన్న తాళములు కూడా బాక్కుని పారిపోతుంటే, తాళముల గురించి వారి వెంటపడగా, వారిపై దాడి చెసి అక్కడి నుండి పారిపోయారు. దాడి చేసినవారిలో చెరుకు రవాణా ట్రాక్టర్ల డ్రైవర్లుగా ఉన్న మరో ఇద్దరు ఏమీ ఎరగనట్టు చెరుకు ట్రాక్టర్లను తీసుకొని పారిపోవడం జరిగింది సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి , బాధితులను పరామర్శించి, కేసును చెడించడానికి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి. నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్,ఐపిఎస్ పర్యవేక్షణలో,డిఎస్పీ వెంకటేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, టెక్నికల్ (ఐటి సెల్) టీం, క్లూస్ టీంలతో టెక్నాలజి ఆధారంగా, తేది 21-12-2024 నాడు నిందితులలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు.

కళింగ భవన్‌లో జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్ చేనేతకారులు చేనేత ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని హస్తకళా ఆర్టిషన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీదేవి విజయ దాస్ అన్నారు. బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి కొలువుదీరిన చేనేతకారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో విభిన్న రకాల హ్యాండ్లూమ్ చీరల తయారీ విధానం, ప్రత్యేకతలు తెలుసుకున్నారు. భారతీయ సంస్కతిలో పట్టు, హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశం లోని 14 రాష్ట్రాల నుంచి 75 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని తెలిపారు.

బాత్రూమ్‌లో అమ్మాయిల ఫొటోలు తీసిన ఆకతాయిలు

ఏలూరు ద్వారకాతిరుమలలోని ఓ పాఠశాలలోని బాత్రూమ్కి వెళ్లిన తమను చెట్టుపైకి ఎక్కి ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసినట్లు బాలికలు ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు పారిపోయారు. బాలికల ఇళ్లలో విషయం చెప్పగా.. తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. పాఠశాల విద్యా కమిటీ ఫిర్యాదుతో సందీప్ కుమార్, జోనుబోయిన జితేంద్రపై పోలీసులు ఆదివారం పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన మహనీయుడు పివీ

- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పివి ఘాట్ లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం నివాళులు అర్పించారు. తలసాని మాట్లాడుతూ దేశం ఎంతో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో అభివృద్ధి కి కృషి చేసిన గొప్ప నాయకుడు పివి అని అన్నారు.

17 భాషలలో అనర్గళంగా మాట్లాడ గలిగే భాషా ప్రావీణ్యుడు పివి. ప్రపంచంలోని దేశాలకు భారతదేశ గొప్ప తనాన్ని చాటి చెప్పిన గొప్ప నాయకులు అయన. దేశానికి పివి నర్సింహారావు చేసిన సేవలకు లభించిన గౌరవం భారతరత్నఅని అన్నారు.

మోండా మార్కెట్ సమగ్ర అభివృద్ధికి త్వరలో ప్రణాళికలు

- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం నాడు మోండా మార్కెట్ లో పర్యటించారు. అక్కడి చి వ్యాపారుల సమస్యలను తెలుసుకున్నారు. తలసాని మాట్లాడెఉతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన మోండా మార్కెట్ పై ఆధారపడి వేలాదిమంది జీవనం సాగిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్ననారు.ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం లో షాపులు దగ్ధమై నష్టపోయిన బాధితులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

పివీని దేశం మరచిపోదు

- టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ భారత రత్న మాజీ ప్రధాని పీవి నరసింహరావు 20 వ వర్ధంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహా రావు. కాంగ్రెస్ పార్టీ ఆస్తి పీవీ నరసింహారావు. గొప్ప సంస్కరణశీలి, మేధావి పీవీ నరసింహారావు చరిత్రను దేశం ఎన్నటికీ మర్చిపోదు. దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి.. దివాలా అంచున ఉన్న ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప ఆర్థిక వేత్త పీవీ అని కొనియాడారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

వనపర్తి వనపర్తి జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఎంపి మల్లు రవి మాట్లాడుతూ దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యంని కాపాడడం కోసం రక్షణ కవచం లాగా ఏర్పడి దేశాన్ని రక్షించాలి అని అన్నారు. అంబేద్కర్ ను అవమానం చేసి మాట్లాడిన బిజెపి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించాలి. భారత పౌరులకు హక్కులు, స్వచ్ఛలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించారు. వాటిని హరించకుండా భారత దేశ పౌరులు గట్టిగా సమాధానం చెప్పాలని అని అన్నారు. రాజ్యాంగానికి పట్టాదారులు ప్రజలు.రాజకీయ నాయకులు కౌలు దారులు లాంటివారు కొద్దీ రాజులు ఉండిపోయేవారు మాత్రమే అన్ని అన్నారు.ప్రజాస్వామ్యం మీద దాడి చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని దేశం లో ఉన్న ప్రజలందరూ గమనించారు అన్ని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఇండియా కూటమి నేతలు పార్లమెంటులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం అన్నారు. ప్రధానమంత్రి మోడీ,అమిత్ షా రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పై దాడి చేస్తున్నారు అన్ని అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంని గద్దె దించే విధంగా భారత పౌరులు కృషి చేయాలి అన్నారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన వ్యాఖ్యలను త్రీవంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పి ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ సుమిత్ర యాదగిరి సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భువనేశ్వరి శ్యామ్ వినోద్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి మండల నాయకులు గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ సెర్చింగ్‌లో

నెంబర్‌వన్‌గా.. త్రిప్తి డిమ్రీ

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

ఇసారి ఆ తప్పు జరగదు : ప్రశాంత్‌నీల్

ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా– వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

మర్రిచెట్టు కింద

మనోళ్లు

ప్రమోద్‌దేవా, రణధీర్, కీర్తన, స్వర్గం ముస్కాన్, రాజేందర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'మర్రిచెట్టు కింద మనోళ్లు'. నరేష్‌వర్మ ముద్దం దర్శకుడు. శ్రీ నారసింహ చిత్రాలయ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, నటుడు నాగమహేష్ కెమెరా స్విచాన్ చేశారు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, రాజీవ్ కనకాల, ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షులు దామోదరప్రసాద్, నిర్మాత సి.కల్యాణ్, రష్మి ఠాగూర్ అతిథులుగా పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'మర్రిచెట్టు కింద మనోళ్లు' అనే టైటిల్ వల్ల ప్రారంభానికి ముందే సినిమా జనాల్లోకి వెళ్లిపోయిందని దర్శకుడు చెప్పారు. చిత్రంలో నటించడం పట్ల పాత్రధారులంతా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా సహ నిర్మాతలు ఆకుల రిషేంద్ర నరసయ్య, బీసు చందర్‌గౌడ్ కూడా మాట్లాడారు.

మోహన్‌బాబుకు

ఇక తిప్పలేనా?.

– బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

మోహన్‌బాబు ఎక్కడకి వెళ్లలేదని.. మనుమరాలు పుట్టిన రోజు వేడుకల కోసం దుబాయి వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్నట్లుగా న్యాయవాది కోర్టుకు చెప్పారు. అయితే, మోహన్‌బాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు మోహన్‌బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. దిగువ కోర్టును ఆశ్రయించాలని మోహన్‌బాబుకు కోర్టు సూచించింది. ఇటీవల జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయనకు, పెద్ద కొడుకు విష్ణు, మనోజ్ గొడవలు జరిగిన విషయం తెలిసిందే. అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు దాడి చేశారు. దాంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అరెస్టు చేయకుండా ఆయన కోర్టును ఆశ్రయించగా.. నిరాశే ఎదురైంది.

క్రికెట్‌కు సచిన్ ఎలాగో..

ఇండియన్ సినిమాకు శంకర్ అలాగా : రామ్‌చరణ్

శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్రక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.

కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

బాలయ్య 'డాకు మహారాజ్' ట్రైలర్ లాంచ్

ఈవెంట్‌కు ముహూర్తం ఫిక్స్.. ఎప్పుడు, ఎక్కడంటే?

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రచార చిత్రాలతో ఆ అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో జోరు పెంచిన చిత్ర బృందం తాజాగా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "గత 20–30 ఏళ్ళలో బాలకృష్ణ గారిని చూడనంత కొత్తగా 'డాకు మహారాజ్'లో కనిపించబోతున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ గారి కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుంది. జనవరి 12న ప్రపంచం వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. ప్రచార కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం. ముఖ్యంగా మూడు భారీ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాము. జనవరి 2న హైదరాబాద్ లో ట్రైలర్ విడుదల వేడుక జరపాలి అనుకుంటున్నాం. జనవరి 4న యూఎస్ లో ప్రీ రిలీజ్ వేడుక చేసి, ఒక పాట విడుదల చేయాలి అనుకుంటున్నాం. జనవరి 8న ఆంధ్రాలో ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నాం." అన్నారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, " పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. వంశీ గారు చెప్పినట్లు, సినిమా చాలా బాగా వచ్చింది. బాలకృష్ణ గారి నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉంటాయి. అదే సమయంలో ఈ సినిమా విజువల్ గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. మీరు ఊహించిన దానికంటే బ్రహ్మాండమైన యాక్షన్ సన్నివేశాలు ఉంటాయి. అలాగే ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ ఉంటాయి.

దర్శకుడు ఏం చెప్తే అది నూటికి నూరు శాతం బాలకృష్ణ గారు చేస్తారు. అలాంటి హీరోతో ఏదైనా కొత్తగా చేద్దామని చేసిన ప్రయత్నమే డాకు మహారాజ్. మాస్, క్లాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఈ సినిమా ఉంటుంది." అన్నారు. 'డాకు మహారాజ్' చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ తో పాటు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంచలన స్వరకర్త తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్ గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

చిరు ఫ్యాన్స్ తిట్టుకున్నా.. పర్వాలేదు

– వాల్తేరు వీరయ్య కంటే డాకు మహారాజ్ బాగా తీశాడు : నాగవంశీ

సినిమా విడుదల సమయంలో సెన్సేషనల్ కామెంట్స్ చేసే నిర్మాత సూర్యదేవర నాగవంశీ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మెగాస్టార్ అభిమానులు తిట్టుకున్నా ఫర్వాలేదు. కానీ దర్శకుడు బాబీ 'వాల్తేరు వీరయ్య' కంటే 'డాకు మహారాజ్' సినిమాని బాగా తీశాడు' అని కామెంట్స్ చేశాడు. ఈ విషయంలో చిరంజీవి ఫ్యాన్స్ తనని తిట్టుకున్నా పర్లేదని స్టేట్ మెంట్ ఇచ్చారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగవంశీ ఈ వ్యాఖ్యలు చేశారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో నాగవంశీ నిర్మించిన చిత్రం 'డాకు మహరాజ్'. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే జనవరి 4న అమెరికాలో ఓ ఈవెంట్ ప్లాన్ చేశారు. మరో ఈవెంట్ విజయవాడలో నిర్వహిస్తామని చెప్పారు. ఆయన మాట్లాడుతూ " బాలకృష్ణతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. ఇప్పటికి కుదిరింది. ఈ సినిమాలో ఆయన్ని చాలా కొత్తగా చూస్తారు. ఇప్పటివరకు ఏ సినిమాలోనూ ఇలాంటి లుక్‌లో ఆయన కనిపించలేదు. అఖండ, లెజెండ్ గురించి ఎలా చెప్పుకుంటున్నారో దీని గురించి కూడా అలానే మాట్లాడుకుంటారు. సినిమా ఇంటర్వెల్‌లోనే నాకు ఫోన్ చేసి ఈ మాట చెబుతారు. ఈ సినిమాకు సంబంధించి మూడు గ్రాండ్ ఈవెంట్స్ ప్లాన్ చేశాం. జనవరి 2న హైదరాబాద్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలనుకుంటున్నాం. తర్వాత రెండు రోజులకు అమెరికాలో ప్రీరిలీజ్ ఈవెంట్ చేసి అక్కడ ఓ పాటను విడుదల చేయనున్నాం. జనవరి 8న ఆంధ్రప్రదేశ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నాం.

బీజేపీ...కాంగ్రెస్‌లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే...

- ఢిల్లీలో బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే వాడుకుంటాండ్లు
- మంథనిలో అంబేద్కర్ గురించి మాట్లాడరు...పేరు ఎత్తరు
- కాంగ్రెస్‌లో బహుజనులాంతా బ్రాహ్మణులు అవుతాండ్లు
- ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని (ప్రశ్న న్యూస్) బారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ,కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమానించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హోమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే మంథనిలో మాత్రంకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయనపేరుఎత్తరని ఎద్దేవా చేశారు.మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు. దేశంలోని 140కోట్ల

ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని

కొట్లాడి ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ప్రాంతంలో ఏ మహనీయుడు గౌరవించబడటం లేదని, కేవలం ఒక్క కుటుంబానికి చెందిన ఇద్దరు తప్ప ఎవరిని గౌరవించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కాకాలాంటి నాయకుడికి సైతం గౌరవం దక్కడం లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యంగంలోని అర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సిద్దించిందని, నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పూర్తిగా అమలు అయిందని ఆనాడు ముఖ్యమంత్రికేసీఆర్ అంబేద్కర్‌కు గౌరవం దక్కేలా 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఈ చరిత్ర బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని, మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

సిఎస్ఆర్ ఆధ్వర్యంలో
రెండవ రోజు మూల సంత

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) డాక్టర్ మర్రి చెన్నారెడ్డి భార్య సావిత్రి దేవి శత జయంతి సందర్భంగా సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా రెండవ రోజు రైతు దినోత్సవం సందర్భంగా మూలం

సంత, సైన్యం వీర నరులకు, రైతులకు గౌరవించడం జరిగింది.దీనికి వివిధ ఎన్జీఓల నుండి అనేక మంది యువకులు ఉన్నారు. రాజ్‌మాతా ఫౌండేషన్, సామాన్య ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మద్దతు ఇచ్చారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు

ముఖ్యఅతిథిగా హాజరైనా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డ్ బోయిన్ పల్లి (ప్రశ్న న్యూస్) నేరాల నియంత్రణ శాంతిభద్రతల పర్యవేక్షణకు ,నేరస్తులను చాకచక్యంగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఓల్డ్ బోయిన్పల్లి అస్మత్ పెట్ లోని బడి మజీద్, అబ్రహార్ నగర్ ముస్లిం బస్తీ ప్రాంగణంలో మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మక్కాల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. అస్మత్ పెట్ లోని బడి మజీద్, అబ్రార్ నగర్ ముస్లిం బస్తీ ప్రాంగణంలో నూతనంగా 15 సీసీ కెమెరాలు ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మక్కాల నర్సింగ్ రావునీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ ని జామియా మస్జిద్ కమిటీ మెంబర్స్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది అలాగే నేరం చేసిన వ్యక్తి తప్పించుకోకుండా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయి అలాంటి సీసీ కెమెరాలు ప్రజల కోసం ఏర్పాటు చేసినందుకు మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావును అభినందించాడు ఇలానే ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య నరేందర్ గౌడ్, సినీ నటుడు, మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మక్కాల నర్సింగ్ రావు బోయిన్పల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ సిరాజ్ బాయ్ మట్టి శీను బాలరాజు హరినాథ్ మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

మా సమస్యలు పరిష్కరించండి

పిల్లా పాపలతో సమ్మెలో పాల్గొన్న ఆశ్రమ పాఠశాల టీచర్స్

సీఆర్టీల గోడు ప్రభుత్వానికి పట్టదా ?

భద్రాచలం (ప్రశ్న న్యూస్) న్యాయ పరమైన డిమాండ్ లను నెరవేర్చాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సీ.ఆర్.టి) సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 4 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శివ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు. మహిళ సీఆర్టీ లకు వేతనంతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలని, ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. సీఆర్టీ లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించి 61 సంవత్సరాలు నిండిన సీఆర్టీ లకు 25 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలన్నారు. సీఆర్టీల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని, మహిళా సీఆర్టీ లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ అమలు చేసి, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అజ్మీర శివ నాయక్, రూప్లా నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుపులేటి శ్రీను, రవికుమార్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్, వీరన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం నాయక్, వీరన్న , హరిరం, రాందాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని శ్రీరంగవరం గ్రామపంచాయతీ పరిధిలో గల కుమ్మరిగడ్డ గ్రామానికి చెందిన తుప్పతి మధు యాదవ్ (30) రాయిలపూర్ గ్రామం నుంచి తన స్వగ్రామానికి టీఎస్08జేఏ8564 అనే నెంబర్ గల తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రాయిలపూర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతు లేనిదే రాజ్యం లేదు...

- ఆరోగ్యంగా కడుపు నిండా పట్టెడన్నం తింటున్నామంటే అది రైతు చలువే
- సింగిల్ విండో కార్యాలయంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని (ప్రశ్న న్యూస్) రైతు లేనిదే రాజ్యం లేదని...రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిలకు శాలువాలు, రైతు కండువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు నారు వేసినప్పటి నుండి పంట చేతికచ్చే వరకు మట్టిలో మట్టయి రేయింబవళ్లు శ్రమిస్తే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదని, ఈ రోజు ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లె అని, అలాంటి రైతులు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదని, అయినా సరే రైతులు మాతం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక వైపు అతివృష్టి, మరో వైపు అనావృష్టి అనునిత్యం రైతులను వెంటాడుతూనే ఉంటాయని, దేశాన్ని రక్షించే జవాన్ కు ఎంత ప్రాముఖ్యత ఉందో... పట్టెడన్నం పెట్టే రైతన్నలకు అంతే ప్రాముఖ్యత ఉందని అన్నారు. అలాంటి అన్నదాతలకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. భారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవంగా జరుపుకుంటామని, ఇతను చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారి చట్టం రద్దయి కౌలు దారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వల్లే ఈ రోజు అనేక మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రైతులకు క్వింటాళ్ కు రూ.500 బోనస్ అందిస్తుండటంతో రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. అలాగే రాబోయే సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అమలు కానుందని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సవాయి గణేష్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి హక్కులను కాలరాస్తున్న ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి

- మండల విద్యాశాఖ అధికారిపై ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు
- ఎం ఈ ఓ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్

జక్రన్ పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా జక్రన్ పల్లి మండల విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపించాలని చర్యలు తీసుకోవాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత పి డి ఎస్ యు సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్ గత కొన్ని రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కారణంగా విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదు వారి సమస్యలను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోవడానికి పి డి ఎస్ యు బృందంగా జక్రన్ పల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోడానికి వెళితే అక్కడ ఉన్న సిబ్బంది పిల్లలతో మాట్లాడడానికి అవకాశం కూడా ఇవ్వకుండా. వారికి ఫోన్ చేసి ఎవరిని రానివ్వద్దు నా ఆజ్ఞ లేకుండా ఎవరు ఉండద్దు అనే విధంగా వ్యవహరించడం విద్యార్థి నాయకులు ఎన్ని సార్లు ఫోన్ చేసిన దానికి స్పందించకుండా ఉండడం విడ్డూరం.?

పిల్లల సమస్యలు ఇబ్బందులు కూడా పట్టించుకోలేని స్థాయిలో ఎంఈఓ ఉండడం దేనికి, అటువంటి అప్పుడు ఆ స్థానానికి వారు అర్హులు కారు ఈ విషయంలో విద్యార్థి నాయకులు అడిగే హక్కు లేకుండా చేయడం ఇది ఆప్రజాస్వామిక చర్య కాబట్టి దీనిని విద్యార్థి హక్కులను కాలరాస్తున్న ఎం ఈ ఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా పాలన అధికారికి కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పి డి ఎస్ యు ఆర్మూర్ ఏరియా కార్యదర్శి నిఖిల్,నాయకులు వినోద్, బీరుగొండ, తదితరులు పాల్గొన్నారు.

రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది

- హరిహరనందన అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామంలో అధికంగా పంటలు సాగు చేసే రైతులు మర్కంటి లింగం, బాసుపల్లి భూపాల్ రెడ్డిలను హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయంలో శాలువతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం రొండ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం, సమాజం బాగుంటుందన్నారు. మనం తినే ప్రతీ మెతుకులో రైతుల కష్టం ఉంటుందని అలాంటి రైతుల అన్ని విధాల బాగుండాలని కాంక్షించారు.రైతును రాజుగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవి, పవన్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లెవాలే ప్రాణాలను కాపాడండి

మంథని (ప్రశ్న న్యూస్) మంథని వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు పంజాబ్ హర్యానా సరిహద్దులో గత 27 రోజులుగా రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాలే అమర నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్తున్నారు ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రైతులతో కలిసి నిరసన తెలియడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ చేస్తున్న అమర నిరాహార దీక్షను కేంద్ర ప్రభుత్వం విరమింపజేసి అతని ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు అలాగే ఢిల్లీకి పాదయాత్ర వేస్తున్న రైతులపై అణిచివేత భాష వాయు ప్రయోగాలను నిలిపివేయాలని లక్సర్ జైలు నుండి రైతులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు రామన్న, రఘు, కుమార్ ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న అక్రమ షెడ్లు

- డిప్యూటీ కమిషనర్ అక్రమ షెడ్లకు అనుమాతులేవి.?
- ఇష్టానుసారంగగా వ్యవహరిస్తున్న ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- సామాన్యుడు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- కార్పొరేటర్లు ఫిర్యాదు చేస్తేనే స్పందిస్తారేమో. పత్రికలో కథనాలు వచ్చిన స్పందించర
- ఉప్పల్ భగాయత్ లో అక్రమ షెడ్లు స్థానిక కార్పొరేటర్ దృష్టికి రావడం లేదా.?
- కార్పొరేటర్ ఫిర్యాదు అంటూ ఆగమేఘాలమీద సిజ్ చేసిన డిసి, వీటిని ఎందుకు వదిలేసారో

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రమ షెడ్ల నిర్మాణాలకు ఉప్పల్ సర్కిల్ అడ్డాగా మారింది. అడిగే వారు ఉన్న అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పట్టించుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. సర్కిల్ పరిధిలోని భగయత్ లో ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ షెడ్లు నిర్మాణం జరుగుతున్నప్పటికీ ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ మౌనం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా ఒకటీ కాదు రెండు కాదు ఎక్కడపడితే అక్కడ భారీ షెడ్లు యదేచ్ఛగా టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ షెడ్డును నిర్మిస్తున్నప్పటికీ ఉన్నత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.అధికారులు సామాన్యుల ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారు కానీ, డబ్బు, అధికార బలం, రాజకీయ బలం ఉన్న నిర్మాణాదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉప్పల్ సర్కిల్ డిసి, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ షెడ్లను కూల్చివేసి, నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

అంత టౌన్ ప్లానింగ్ కనుసైగల్లోనే..

ఉప్పల్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా అవినీతిమయమైపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. భగయత్ లో ఎక్కడపడితే అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్లు నిర్మించడంపై స్థానికుల నుండి ఫిర్యాదులు రావడంతో పాటు పత్రికల్లో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ ఏసీపీ సెక్షన్ ఆఫీసర్ సురేష్ స్పందించకపోవడం వెనుక లంచాలే కారణం అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కార్పొరేటర్ ఫిర్యాదు వచ్చిందంటూ ఆగ మేఘాల మీద షెడ్డుని సీజ్ చేసిన డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు మిగిలిన అక్రమ షెడ్ల నిర్మాణాలు కనిపించకపోవడం ధృతరాష్ట్రపానులకు నిదర్శనం అన్నట్లుగా మారింది పరిస్థితి అని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులకు కావలసింది ఇవ్వకుంటే ఎవరో ఒకరి పేరు చెప్పి వాటిపై చర్యలు తీసుకోవడం జిహెచ్ఎంసి లో పరిపాటిగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై సెక్షన్ ఆఫీసర్ ను వివరణ కోరగా నోటీసులు జారీ చేశాం, చర్యలు తీసుకుంటాం అంటారే తప్ప ఏమి నోటీసులు ఇచ్చారో ఏం పర్మిషన్ ఉన్నాయో.? లేదో అనుమతి పత్రాలు చూపకపోవడం ఆయన అవినీతి పాలనకు నిదర్శనంగా మారింది. మీడియాకు సైతం పత్రాలు చూపడం లేదంటే ప్రభుత్వ అధికారికి పాలన పారదర్శకత లేదా అంటే అవినీతి అక్రమాలకు పాల్పడి పాలనను పారదర్శకత లేకుండా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వాస్తవానికి ప్రభుత్వ అధికారులు ప్రజలు ఏది అడిగినా వాటికి ఉన్న అనుమతులు పత్రాలు చూపించాలి కానీ ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు భారీగా అవినీతికి పాల్పడి అనుమతి పత్రాలు చూపించడం లేదని ఇలా భారీగా అవినీతికి పాల్పడి ఒక్కొక్క అధికారి కోట్లకు పడగలుగుతారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన జిహెచ్ఎంసిలో ఉన్న విజిలెన్స్ అధికారులు, ఏసీబీ స్పందించి ఉప్పల్ భగాయత్ లో జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారుల ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, **(ప్రశ్న న్యూస్)** : తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో క్రైమ్ రేట్ తగ్గించాం:రాచకొండ సీపీ

- నాలుగు శాతం పెరిగిన క్రైమ్ రేట్,88. 25 కోట్ల డ్రగ్ సీజ్
- విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామన్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీరా బాబు తెలిపారు. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదిక ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. "ఈ ఏడాది నమోదైన 33,084 కేసుల్లో 25,143 కేసులు పరిష్కరించాం. 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాం. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్గా రాచకొండ నిలిచిందన్నారు. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడిందని అందులోనూ అగ్రస్థానంలో నిలిచాం అన్నారు. సంచలనం సృష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడిందని వివిధ కేసులో 160 మందికి శిక్ష ఖరారైందన్నారు.

- సైబర్ బాధితులకు రూ.22 కోట్ల రిఫండ్

లోక్ అదాలత్లో 11,440 కేసులతో పాటు 70,791 పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ ఏడాది డయల్ 100 ద్వారా 2,41,742 ఫిర్యాదులు వచ్చాయి. అన్ని విభాగాల్లో కలిపితే క్రైమ్ రేటు 4% మాత్రమే పెరిగింది. గతేడాదితో పోలిస్తే హత్యకేసుల్లో ఎలాంటి మార్పు లేదు. చోరీ కేసులు 6%, డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు 23% తగ్గాయి.రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్ను సీజ్ చేశాం. మొత్తం 521 మంది డ్రగ్ నేరస్థులను అరెస్ట్ చేశాం. ఆ నిందితులపై 165 రౌడీషీట్లు ఓపెన్ చేశాం. ఎన్నికల సందర్భంగా రూ.16 కోట్ల నగదు, మద్యం సీజ్ చేశాం. సైబర్ బాధితులకు రూ.22 కోట్లు రిఫండ్ అయ్యేలా చర్యలు చేపట్టాం అన్నారు.

మోహన్ బాబుకు నోటీసులు ఇస్తాం

కమిషనరేట్ పరిధిలో హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయి. భయానక వాతావరణాన్ని సృష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయి. సినీనటుడు మోహన్ బాబు కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ఇది కోర్టు పరిధిలో ఉంది. హైకోర్టు ఆయనకు ఈనెల 24 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

కూర్చొని మాట్లాడదాం

- అల్లు అర్జున్ మామకు టీపీసీసీ చీఫ్ ఫోన్
- గాంధీ భవన్‌కు వచ్చిన అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి
- దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిన చంద్రశేఖర్ రెడ్డి
- విషయం తెలిసి ఫోన్ చేసిన టీపీసీసీ చీఫ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అల్లు అర్జున్, పుష్ప-2 సినిమా విషయంలో తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నేత, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తన పార్టీ కీలక నేతలను కలిసేందుకు గాంధీ భవన్‌కు వెళ్లడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. గత కొన్ని రోజులుగా పుష్ప-2 సినిమాపై, అల్లు అర్జున్‌పై కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తుండటం, అల్లు అర్జున్‌పై సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు సహా అనేక పరిణామాల వేళ చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లారు. అయితే అక్కడ చంద్రశేఖర్ రెడ్డికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కలవలేదని తెలుస్తోంది. అయితే తాను ప్రెస్‌మీట్‌లో ఉన్నానని అందుకే చంద్రశేఖర్ రెడ్డిని కలవలేకపోయాయనని పీసీసీ చీఫ్ వెల్లడించారు. తాను చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇక గాంధీభవన్‌కు చేరుకున్న చంద్రశేఖర్ రెడ్డి అక్కడ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని కలిసినట్లు తెలుస్తోంది. దీపాదాస్ మున్షీతో పాటు పీసీసీ చీఫ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు ఉన్నారనే సమాచారంతో చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌కు వెళ్లినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లిన సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో ఉన్నందున ఆయన దీపాదాస్ మున్షీని మాత్రమే కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి. ఇక ఆ విషయం తెలుసుకున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆ తర్వాత చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడినట్లు స్వయంగా. ఆయన మీడియాకు వెల్లడించారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత అని ఆయన తనకు మంచి మిత్రుడు అని పీసీసీ చీఫ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చిన సమయంలో తాను మీడియా సమావేశంలో ఉన్నానని అందుకే ఆయన దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిపోయినట్లు చెప్పారు. అయితే దీపాదాస్ మున్షీతో చంద్రశేఖర్ రెడ్డికి అంతగా పరిచయం లేకపోవడంతో తొందరగా మాట్లాడి వెళ్లిపోయారని పేర్కొన్నారు. అనంతరం తాను చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడానని ఒకట్రెండు రోజుల్లో కూర్చొని మాట్లాడదాం అని చెప్పినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588